కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 20 డిసెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 261 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

అమిత్ షా వ్యాఖ్యలపై
దేశవ్యాప్త ఉద్యమం

కాంగ్రెస్ నేతలు ఖర్గే, రాహుల్ ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబర్ 19(నిఘా న్యూస్) భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవమానించారని, అందుకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల్ని ..మిగతా 2లో

మార్చ్ 21 నుండి...
10వ తరగతి పరీక్షలు

పరీక్షల షెడ్యూల్ విడుదల

2

పార్లమెంటులో...
వార్ సీన్

భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగికి గాయాలు, ఆసుపత్రిలో చికిత్స





స్పృహ తప్పిన బిజెపి ఎంపీ, మరో ఎంపీ తలకు కుట్లు, ఐసీయూలో చికిత్స

- అంబేద్కర్‌ను బిజెపి అవమానించిందన్న కాంగ్రెస్
- కాంగ్రెస్సే అంబేద్కర్‌ను అవమానించిందన్న బిజెపి
- పార్లమెంటు ఆవరణలో పరస్పరం ఆందోళనకు దిగిన ఎంపీలు
- రాహుల్ గాంధీ తోయడం వల్లే బిజెపి ఎంపీలకు గాయాలని విమర్శలు
- రాహుల్ పై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు కసరత్తు
- పార్లమెంటులోకి రాకుండా అడ్డుకుని బెదిరించారన్న రాహుల్
- సీసీ కెమెరాలు పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయన్న రాహుల్
- హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసన

న్యూఢిల్లీ డిసెంబర్ 19 (నిఘా న్యూస్): పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని ..మిగతా 2లో

ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లపై
సిట్ విచారణ

అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి

అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్19(నిఘా న్యూస్): ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ..మిగతా 2లో

అమరావతిలో
24,276 కోట్ల పనులకు అనుమతులు

పోలవరం ప్రాజెక్టు ఎడమ కాల్వ పనులకు మళ్లీ టెండర్లు

10 జిల్లాలోని వరద బాధితులకు రుణాల రీ షెడ్యూల్‌పై చర్చ

ఇంటర్ విద్యార్థులకు ఉచిత భోజనం, పాఠ్యపుస్తకాలు

కీలక నిర్ణయాలకు ఏపీ కేబినెట్ ఆమోదం

అమరావతి డిసెంబర్ 19 (నిఘా న్యూస్): ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో రూ. 24,276 కోట్ల విలువైన పనులకు పాలనాపరమైన అనుమతులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు రుణానికి, కేఎఫ్‌డబ్ల్యూ ఆర్థిక సంస్థ ద్వారా రూ. 5 వేల కోట్ల రుణానికి ఆమోదం వ్యక్తం చేసింది. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాల్వ పనులకు మళ్లీ టెండర్లు పిలిచే ప్రతిపాదనకు, హంద్రీ నీవా సుజల స్రవంతి రెండో దశ పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్‌కు అనుమతి నిస్తూ నిర్ణయం తీసుకుంది. వర్షకాలంలో భారీ వర్షాలకు నష్టపోయిన 10 జిల్లాలోని వరద ప్రభావిత బాధితులకు రుణాల రీ షెడ్యూల్‌పై, రైతులకు రుణాల రీషెడ్యూల్ కోసం స్టాంప్ డ్యూటీ మినహాయించే ప్రతిపాదనపై చర్చ కొనసాగింది. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలకు ఉచితంగా ఇచ్చే అంశం, ..మిగతా 2లో

భూ భారతి చట్టం ప్రకటనపై
బీఆర్ఎస్ నోటీసులు

ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం

భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు



హైదరాబాద్ డిసెంబర్ 19 (నిఘా న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ..మిగతా 2లో

ఈ-కార్ కేసులో
ఏ1గా కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై కేసు

- డాలర్ల రూపంలో విదేశీ సంస్థకు చెల్లింపులు
- ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్
- నాలుగు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు
- కేసీఆర్, నాటి సీఎస్ సోమేష్‌నూ విచారించే అవకాశం

2

కుల్గామ్‌లో ఐదుగురు
టెర్రరిస్టుల హతం

భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పుల

శ్రీనగర్ డిసెంబర్ 19 (నిఘా న్యూస్) జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు టెర్రరిస్టులు హతమయ్యారు. కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం అందడంతో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు తనిఖీలు ..మిగతా 2లో

క్వశ్చన్ అవర్‌లో మంత్రులే
ప్రశ్నలు అడిగే సాంప్రదాయం తగదు

ప్రశ్నోత్తరాల అర్థాన్ని మార్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కొత్త సంస్కృతిని తీసుకరావొద్దని హరీష్ రావు సూచన

ఏ హోదాలో హరీష్ రావు మాట్లాడుతున్నారన్న మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 19 (నిఘా న్యూస్) కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. ప్రశ్నోత్తరాల్లో ..మిగతా 2లో

ఎవరికి ఏ కష్టం వచ్చినా...
నా వైపే చూడండి

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

చంద్రబాబు పాలనలో ప్రశ్నిస్తే కేసులు

వైసీపీ కార్యకర్తలెవరూ భయపడొద్దని జగన్ పిలుపు

అమరావతి:డిసెంబర్ 19 (నిఘా న్యూస్) చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ప్రకటించిన విజన్ 420 కాదని మేనిఫెస్టోను ఎగ్గొట్టే ప్రణాళిక కాదని దుయ్యబట్టారు. విజన్ పేరుతో రంగురంగుల కథలు చేస్తున్నారని.. బాబు విజన్ చూస్తే ఆశ్చర్యమేస్తుందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ..మిగతా 2లో

ఈ రేస్ వ్యవహారంలో శాసనసభలో
చర్చకు అనుమతించండి

ఏసీబీ కేసు నమోదుపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్,డిసెంబర్ 19(నిఘా న్యూస్) ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై కేసు నమోదు చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలని అన్నారు. సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. 'నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం, ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఉంటే ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి. ఫార్ములా ఈ రేస్‌లో కుంభకోణం జరిగిందని అంటున్నారు. చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మరోవైపు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని శాసనసభలో ప్రస్తావిస్తూ'మేము ఏదైనా ప్రశ్నిస్తే మమ్మల్ని దబాయించి విచారణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. ఇదే కదా మీరు చేసేది. రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు.' అని ..మిగతా 2లో

ఈ-కార్ కేసులో ఏ1గా కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 19(నిఘా న్యూస్) ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఆయనతో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపైనా ఏసీబీ అధికారులు గురువారం కేసు నమోదు చేశారు. ఏ1గా కేటీఆర్, ఏ2గా అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చారు. కాగా, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని అభియోగాలు మోపుతూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో కేటీఆర్‌పై 13(1) ఏ ,13(2) పీసీ యాక్ట్, 409, 120బీ కింద కేసు నమోదైంది. ఇదిలా ఉండగా, గత బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్బీఐ గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా ఎఫ్ఈఓ కంపెనీకి రూ.46 కోట్లు హెచ్ఎండీఏ చెల్లించింది. ఇందుకు పెనాల్టీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించింది. కాగా, ఈ రూ. 46 కోట్ల నిధులకు కేబినెట్ అనుమతి, ఫైనాన్స్ క్లియరెన్స్ లేకుండానే నిధులు చెల్లించినట్టు కేటీఆర్‌పై అభియోగాలు ఉన్నాయి. అదేవిధంగా ఫైనాన్స్ సెక్రటరీ క్లియరెన్స్ లేకుండానే నిధుల విడుదలైనట్టు అధికారులు గుర్తించారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఎవరి అనుమతి లేకుండానే చెల్లింపులు జరిపినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ అనుమతి తీసుకుని ఫార్ములా ఈ-రేస్ వ్యవహారానికి సంబంధించి విచారణ జరపాలని సీఎస్ శాంతికుమారి రాసిన లేఖ ఆధారంగా ఏసీబీ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

కేటీఆర్ ఆధ్వర్యంలోనే ఒప్పందం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఫిబ్రవరిలో ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్‌జెన్, మున్సిపల్ శాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం చేసుకుంది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్‌ను అప్పటి ప్రభుత్వం నిర్వహించింది. ఈ వ్యవహరమంతా అప్పటి మున్సిపల్, ఐటీశాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగింది. అప్పటి మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఎంఓయూ చేశా అని, ఒప్పందంపై ఐఏఎస్ అరవింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. అయితే, ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. ఇప్పుడు వీటన్నింటిపై ఏసీబీ అధికారులు దర్యాప్తు చేయనున్నారు. అదేవిధంగా ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్టు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ అధికారులు నోటీసులు ఇవ్వనున్నారు. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేయనున్నారు. అయితే, నిధుల మళ్లింపుపైనే ఏసీబీ అధికారులు దృష్టి పెట్టనున్నారు. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలో పరిశీస్తారు. ఈ-రేస్ నిర్వహించిన సంస్థలకు కూడా నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది.

కేసీఆర్‌ను కూడా విచారించే అవకాశం.

ఈ కేసులో అప్పటి సీఎం కేసీఆర్‌తో పాటు నాటి సీఎస్ సోమేష్ కుమార్‌ను కూడా విచారిస్తారని సమాచారం. అయితే, ఈ కేసు దర్యాప్తులో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణనే కీలకం కానుంది. వీరందరిని విచారించిన తర్వాతే కేసు కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

అమిత్ షా వ్యాఖ్యలపై
దేశవ్యాప్త ఉద్యమం

మొదటి పేజీ తరువాయి...

ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు. ఈ వ్యవహారంపై దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. దిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే, రాహుల్ సంయుక్తంగా విరీడియా సమావేశం నిర్వహించారు. 'అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశాం. అది జరగదని మాకు తెలుసు. అందుకే నిరసనలు చేపట్టాం. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు భాజపా ఇతర అంశాలను లేవనెత్తుతోంది. భాజపా ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారు. నన్ను నెట్టారు. నేను బ్యాలెన్స్ తప్పి కింద పడ్డాను' అని ఖర్గే అన్నారు. భాజపా-ఆరెస్సెస్ ఆలోచన రాజ్యాంగానికి, అంబేద్కర్‌కు వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు గాను అమిత్ షా క్షమాపణలు చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, అదానీ వ్యవహరంపైనా తమ డిమాండ్‌ను లేవనెత్తుతామన్నారు.

ఈ రేస్ వ్యవహారంలో
శాసనసభలో చర్చకు అనుమతించండి

మొదటి పేజీ తరువాయి...

మండిపడ్డారు. అటు, ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం స్పందించారు. రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తోన్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం రాజకీయ అమాయకత్వమే తప్ప మరొకటి కాదని కవిత పేర్కొన్నారు.

క్వశ్చన్ అవర్‌లో మంత్రులే
ప్రశ్నలు అడిగే సాంప్రదాయం తగదు

మొదటి పేజీ తరువాయి...

భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. దీనిపట్ల హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడటం ఏంటని, ఒక మంత్రి మరో మంత్రిని ప్రశ్నించడం ఏంటన్నారు. కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందన్నారు. అప్పుడు వారు సరిగ్గా చేసిఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. అయితే ఏ హోదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆయనకు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అతిఎక్కువ పాలించింది కాంగ్రెస్ పార్టీ. నేడు మూసీ వల్ల నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారంటే దానికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే నన్నారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను నల్లగొండ జిల్లా, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించేదే బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందే, తాము ఏం చేశామో చర్చ పెట్టాలన్నారు. ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నకు సూటిగా జవాబు వచ్చినట్లయితే పది ప్రశ్నలకు ఆన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు మూడు నాలుగు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుందని, ఒక్కో ప్రశ్నకు సూటిగా సమాధానం వచ్చేలా చూడాలన్నారు. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే తాము కల్పించుకోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వాటికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు.

కుల్గామ్‌లో ఐదుగురు టెర్రరిస్టుల హతం

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించాయి. ఈ క్రమంలో ముష్కరులు భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు చనిపోయారని ఇండియన్ ఆర్మీకి చెందిన చినార్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. టెర్రరిస్టుల కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడినట్లు తెలిపింది. ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నదని పేర్కొంది. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని వెల్లడిరచింది. కాగా, ఈ నెల ఆరంభంలో శ్రీనగర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ ఉగ్రవాది చనిపోయాడు. అతడు గగన్‌గిర్, గందేర్బల్ ప్రాంతాల్లో సాధారణ పౌరుల హత్యలతోపాటు పలు ఉగ్ర దాడుల్లో పాల్గొన్నాడని అధికారులు వెల్లడించారు.

భూ భారతి చట్టం ప్రకటనపై
బీఆర్ఎస్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొత్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా, ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదా బైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొందిస్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చనున్నట్టు ప్రభుత్వం చెప్తున్నది. ఆయా సర్వే నంబర్లలోని భూములన్నింటినీ ప్రభుత్వ భూములుగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చుతామని తెలిపింది. దీంతో 2014కు ముందు పొరపాటున ప్రభుత్వ భూమిగా నమోద్కె 2014 తర్వాత వివాదం ముగిసి, పట్టాభూమిగా మారిన భూములన్నీ ఇప్పుడు మళ్లీ నిషేధిత జాబితాలోకి చేరనున్నాయి. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను 3 నెలల్లో తీసుకురానున్నారు.

పార్లమెంటులో వార్ సీన్

మొదటి పేజీ తరువాయి...

మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడిరచారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి విరీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా విరీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేద్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

ఎవరికి ఏ కష్టం వచ్చినా... నా వైపే చూడండి

మొదటి పేజీ తరువాయి...

అనంతరపురం జిల్లాలోని నేతలతో సమావేశంలో మాట్లాడిన జగన్ ఎన్డీఏ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.ఆరు నెలలకే చంద్రబాబు ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోందిని జగన్ వ్యాఖ్యానించారు. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదన్నారు. అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం ధర్మం కాదనేది తన నమ్మకమని జగన్ ఉద్ఘాటించారు. ఐదేళ్ల మన పాలనలో చరిత్రలో ఎప్పుడూ జరగని మార్పులు చేశామని గుర్తు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా భావించి అమలు చేశామన్నారు. ఆరు నెలల గడవకముందే చంద్రబాబు చెప్పిన మాటలు మోసాల్కె కంటికి కనిపిస్తున్నాయని జగన్ దుయ్యబట్టారు. "ఆరోజు నేను ఎన్నికల్లో చెప్పాను. చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే అని. చంద్రబాబును నమ్మడం అంటే పులినోట్లో తలపెట్టడమే అని ఇవాళ ఆరు నెలల తిరక్క ముందే అదే కనిపిస్తోంది. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒకటే మాట వినిపిస్తోంది. జగన్ పలావు పెట్టాడు. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు. పలావు, బిర్యానీ రెండూ పోయాయి. ఏమీ లేకుండా చంద్రబాబు రోడ్డు మీద నిలబెట్టాడు అన్న చర్చ నడుస్తోంది" అంటూ జగన్ కామెంట్స్ చేశారు. చంద్రబాబును ఎవరైనా ప్రశ్నిస్తే.. ఆ ప్రశ్నించే స్వరాన్ని అణగ దొక్కుతూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయని ఆరోపించారు. లిక్కర్, శాండ్ మాఫియాతో పాటు ప్రతి నియోజక వర్గంలోనూ పేకాట క్లబ్బులు నడుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమబాట పట్టడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ బిల్లుల మీద ఈనెల 27న ఆందోళనకు పిలుపునిచ్చామని జగన్ చెప్పారు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు కూడా విడుదల చేయటం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు త్రైమాసికాలు గడిచిపోయాయని.. అయినా డబ్బులు ఇవ్వటం లేదని ఆక్షేపించారు. "ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం. మనకూ తప్పనిసరిగా ట్రైమ్ వస్తుంది. ప్రజలకు తోడుగా, ప్రజల తరపున వారికి అండగా గొంతు విప్పాల్సిన తరుణమిది. అప్పుడే మనం నాయకులుగా ఎదుగుతాం. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయి. కేసులు ఉంటాయి. జైల్లో కూడా పెడతారు. నేను మీ అందరికీ చెబుతున్నాను. కష్టాలు ఎల్లకాలం ఉండవు. కష్టం తర్వాత సుఖం ఉంటుంది. ఏ కష్టం ఎవరికి వచ్చినా నా వైపు చూడండి. నన్ను 16 నెలలు పెట్టారు. ప్రతిపక్షం ఉండదు. అడిగే వాడు ఉండడని నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. మరలా మన ట్రైం వస్తుంది. జమిలి వస్తుందంటున్నారు. దేనికైనా మనం సిద్ధమే. ఎవ్వరూ, ఎక్కడా భయపడొద్దు. దేన్నైనా ఢీ కొందాం. మీ అందరికీ జగన్మోహన్‌రెడ్డి, పార్టీ అండగా ఉంటుందని జగన్ భరోసానిచ్చారు.

మార్చ్ 21 నుండి...
10వ తరగతి పరీక్షలు

పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ డిసెంబర్ 19 (నిఘా న్యూస్) ఎస్ ఎస్ సి తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడిరది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు.

పది పరీక్షల ట్యైం టేబుల్ ఇదే..

మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్
మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)
మార్చి 26(బుధవారం) గణితం
మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్)
మార్చి 29 (శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్)
ఏప్రిల్ 2 (బుధవారం) సోషల్ స్టడీస్
ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1
ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

అమరావతిలో 24,276 కోట్ల పనులకు అనుమతులు

మొదటి పేజీ తరువాయి...

ఇంటర్ విద్యార్థులకు మధ్యా హ్న భోజనానికి సంబంధించి నిధుల విడు దలపై చర్చ జరిగింది. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం వ్యక్తం చేసిన కేబినెట్ వెయ్యి కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీకి ఆమోదం తెలిపింది . మంగళగిరి ఎయిమ్స్‌కు అదనంగా మరో 10 ఎకరాల భూమి కేటాయించడానికి నిర్ణయం తీసుకుంది.

ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లపై
సిట్ విచారణ

మొదటి పేజీ తరువాయి...

ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జ్కెకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడిరచబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

చిన్న పోర్ల గ్రామంలో సమయానికి రాని డాక్టర్లు

నారాయణపేట, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలోని చిన్న పోర్ల గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో వైద్యులు సమయానికి రావడం లేదని రోగులు ఆందోళన వ్యక్తపరిచారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఉదయం10 గంటలు దాటినా రావడంలేదని, ఎప్పుడు వస్తారో ఇప్పుడు వెళ్లిపోతారో అనేది ఆ భగవంతుడికే తెలియాలని వారు పేర్కొన్నారు. ఆయుర్వేద ఆసుపత్రికి మందుల కోసం చుట్టుపక్కల 10 గ్రామాల నుంచి రోగులు వస్తారని అయితే సమయానికి డాక్టర్లు లేకపోవడంతో రోగుల సంఖ్య భారీగా తగ్గిందని బాధితులు వివరించారు. జిల్లా అధికారులు ఇకనైనా ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

శ్రీకాళహస్తీలో సంకటహర చతుర్థి హెూమం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు సంకటహర చతుర్థి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో గల కన్యమూల గణపతి సన్నిధానం వద్ద సంకటహర చతుర్థి హెూమాన్ని దేవస్థానం పౌరోహితులు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా కలస్థాపన గణపతి పూజ పుణ్యా వచనము కలశానికి పుష్పాలతో పూజలు చేసి హెూమ గుండానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గురువారం జనసేన అన్నదానం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోట ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు తేజ, పట్టణ ఉపాధ్యక్షులు జ్యోతిరామ్, పేట చిరంజీవి సురేష్,హేమంత్ కుమార్, దినేష్, కొప్పాల వెంకటేష్, లక్ష్మణ్,మనీ, శ్రీనివాసులు,ముని చంద్ర, వెంకటరమణ యాదవ్, వెంకటయ్య, సాయి, గురు, ముని కుమార్, గోపి, రమేష్, అల్లా భాష, దివాకర్, చందు,వీర మహిళలు, లక్ష్మి, కవిత, రాజ్యలక్ష్మి, శారద, గాయత్రి, బత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

తూప్రాన్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగుల నరేందర్ అనారోగ్య నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందగా ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇందుకుగాను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పట్లూరి శ్రీలత ఆధ్వర్యంలో 53 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి అందజేశారు. ఇందులో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేపల్లె ప్రశాంత్, యాదగిరి, చంద్రం, మన్నె కృష్ణ, ప్రవీణ్, పవన్ తదితరులున్నారు.

మున్సిపల్ కమిషనర్ పాతూరికి చేంజ్ మేకర్స్ అవార్డు

తూప్రాన్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): 2021-2024 వరకు స్వచ్ఛ భారత్ మిషన్ విభాగంలో స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శనను, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించినందుకు గాను సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచి నందుకుగాను మున్సిపాలిటీలకు ఎంఓహెచ్ యుఏ సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19న సిల్వర్ హెూక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ డా.సునీత నరైన్ సి ఎస్ ఈ డైరెక్టర్ చేతుల మీదుగా చేంజ్ మేకర్ అవార్డును తూప్రాన్ పురపాలక సంఘ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆయన తోపాటు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు పాల్గొని అవార్డును అందుకున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన మాజీ మున్సిపల్ చైర్మన్

భువనగిరి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. భువనగిరి మున్సిపల్ పట్టణ పరిధిలోని 8వ వార్డు సీతానగర్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని అధికారులు చేప్పటిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులను పరిశీలించి ఇందిరమ్మ యాప్ లో లబ్దిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మునిసిపల్ పరిధిలోని ప్రతి వార్డులో లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ఇందిరమ్మ కమిటీలు వేసినట్లు ఆయన తెలిపారు. సర్వే ఆధారంగా అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తారని ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు వచ్చిందని, లబ్దిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్ అప్లోడ్ అధికారి పాండు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, సిరుపంగ నాగరాజ్ గోపి మనమ్మ, కూర నాగేందర్, ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు.

డిబీఎఫ్ఆధ్వర్యంలో.. కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

హన్మకొండ, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.గురువారం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి,ప్రధాని నరేంద్ర మోడీకి, బిజెపి నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి కేంద్ర హెూం మంత్రిగా ఉండి నిండు సభలో అదే రాజ్యాంగ నిర్మాతను అవమానించడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, డిబీఎఫ్ నాయకులు మోరే ఐలయ్య, మాట్ల మురళి, అమ్ముల అశోక్, పోలేపాక మల్లేశం, కొలిపాక రమేష్, గొడిశాల హరినాథ్, ప్రముఖ గాయకులు గిద్దె రాంనర్సయ్య, గోల్కొండ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసిన టిజేఎస్

హైదరాబాద్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తూ టిజెఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి.జె.ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు ఎం. నర్సయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాకుండా, దేశ సమానత్వ స్ఫూర్తికి ప్రతీక. దేశ ప్రజలు ఎప్పటికీ ఆయన సేవలను గౌరవంతో స్మరించుకుంటారని అలాంటి మహానాయకుడు పై అమిత్ షా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అగ్రకుల దురహంకారాన్ని ప్రదర్శిస్తూ, సబ్బండ వర్గాలను అవమానించే విధంగా ఉన్నాయన్నారు. వెంటనే అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఆయనను హెూం మంత్రి పదవి నుండి మోడీ భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టి.జె.ఎస్ నాయకుడు సర్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన మహానేత అంబేద్కర్ గురించి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు భారత ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి. ఇది మానవ సమానత్వానికి, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉంది. వెంటనే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని జాతికి క్షమాపణ చెప్పాలని, హెూంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.జె.ఎస్ నాయకులు బట్టల రాంచందర్, మనేపల్లి లక్ష్మణ్, పుష్పానీల గౌడ్, జైపాల్ రెడ్డి, హన్మంతు గౌడ్, రంజిత్ కుమార్, మాణిక్యం, భాస్కర్, భూషణ్, సురేష్ కుమార్, సయ్యద్ అబ్రార్, కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సేవలను కించపరిచే వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, ఇటువంటి వ్యాఖ్యలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు.

రాజ్యాంగ నిర్మాత పై అమిత్ షా మాటలు దారుణం

భగ్గుమన్న సామాజిక సంఘాలు, దిష్టిబొమ్మ దహనం చేసిన దళిత సంఘాల నాయకులు

మల్కాజిగిరి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బహుజన జాతుల ఆరాధ్యుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేత్కర్ పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలపై రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొగడడం ఫ్యాషన్ అయిపోయింద ని అంబేద్కర్ పేరు బదులు హిందూ దేవుళ్లను స్మరిస్తే స్వర్గానికి పోతారని రాజ్యసభలో అంబేద్కర్ ను హేళన చేస్తూ అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీరును వ్యతిరేకిస్తూ గురువారం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో పలు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తీసివేయాలని కులాల మధ్య రిజర్వేషన్ చిచ్చు పెట్టాలని ఈ మనువాద బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య. గంగాధరి కృష్ణ, పిఎస్ శ్రీనివాస్, ఎలిమెల గణేష్, ఉపేందర్, నీలం సతీష్. లక్ష్మీ ఆనంద్, కవిత, బైరు అనిల్, జంగిలి శివకుమార్, ఎలిమెలి ప్రశాంత్, జి నరేష్ ఎం సురేష్, చరణ్ గిరిగోపీనాథ్, మేకల నర్సింగ్ రావు, మల్లేష్. నర్సింగ్ రావు, బాల్రాజ్, భరత్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అనుకూలమైన స్థలాలు కేటాయించాలి

శ్రీకాకుళం, డిసెంబరు 19 (నిఘా న్యూస్): టెక్కలి రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే నిరుపేదలు, తోపుడు బళ్ళతో ఉన్న వీధి విక్రయదారులకు రోడ్డు పక్కన నుండి తొలగించారు. సరియైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని టెక్కలి ఆర్ డి ఓకి తెలియచేయడం జరిగింది. చిన్న బజారులో ఉన్న ప్రస్తుతం చూపించినటువంటి స్థలం సరిపోదన్నారు. అలాగే పాత బస్టాండ్ లో కూరగాయలు అమ్ముతున్న భవనానికి వెనుక ఒక లైన్ పండ్ల బళ్లకు అవకాశం ఇమ్మని కోరడం జరిగింది. అలాగే పట్టు మాదేవి కోనేరు చెరువుగట్టు, మిగతా కొన్ని స్థలాలను ఆర్డిఓకి సూచించడం జరిగింది. అయితే అధికారులతో మాట్లాడి చెబుతామన్నారు. మీరు చెప్పిన స్థలంలో అంత మంది అందుకీ చాలదు. వాళ్ళు కొలిచిచ్చిన 5-5 స్థలం బండి కంటే తక్కువ పరిమాణం కొలిసి ఇచ్చారు. కాబట్టి కొంతమందిని అక్కడికి, మరి కొంతమందిని పాత బస్టాండ్ లోన అడ్జస్ట్ చేయమని కోరారు. ఏదిఏమైనా పండుగ వరకు ఉన్న స్థలాల్లో ఉండేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్జాన మాధవరావు,వరదరాజులు, తిరుపతి,చిన్నమ్మ డు,సీత, మల్లి నీలవేణి, సిపిఎం నాయకులు కొల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో మానసికోల్లాసం

హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందని హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ అన్నారు. ఆక్స్ ఫర్డ్ స్కూల్ లింగంపల్లి శాఖ 26 వ క్రీడా దినోత్సవం చందానగర్ పిజెఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ పాఠశాలలు తమ విద్యార్థులకు క్రీడా సదుపాయాలు కల్పించాలని, తద్వారా విద్యార్థులు క్రీడల్లో మరింత రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడా పోటీలలో రాణించిన విజేతలకు బహుమతుల ప్రధానంతో పాటు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల రీజినల్ ఇంచార్జీ ఆరోగ్య రెడ్డి, ప్రిన్సిపాల్ మాలిన్ బీ, ప్రశాంతి, నస్రీన్, స్వాతి, మేరీతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ కాలభైరవ బ్రహ్మోత్సవాలకు కేటీఆర్ హాజరు

కేటీఆర్ ని ఆహ్వానించిన ఆలయ కమిటీ ప్రతినిధులు

ఉప్పల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్‌లోని శ్రీ స్వయంభు కాలభైరవ దేవాలయం బ్రహ్మోత్సవాలు ఈనెల 22, 23వ తేదీల్లో జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆలయ కమిటీ సభ్యులు కేటీఆర్ ను సత్కరించి ఆహ్వాన పత్రాన్ని అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తప్పకుండా బ్రహ్మోత్సవాలకు హాజరవుతా నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కన్నయ్య, ఆలయ కమిటీ సభ్యులు కంచ మీది శివయ్య, వినోద్ రెడ్డి, నిరంజనా చారి, పూజల లక్ష్మణ్,ఉపేందర్, ఈగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ఉప్పల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు రూ.60 వేలు,మరెడ్డి రూ.60,వేలు దీపిక రూ.60,వేలు ఎండి.హమీద్ రూ.60,వేలు విజయ్ తేల్కర్ రూ.60 వేలు,పవన్ రూ.60 వేలు, సుకన్య రూ.60 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ నాయక్ ,ఎండి రఫీక్ , లూకాస్ ,లింగంపల్లి రామకృష్ణ,నెమలి అనిల్, సుధాకర్,మశెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు, తొకట రాజు,మంద సుమన్ రెడ్డి,కుమార్ మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

తూప్రాన్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని మాల మహానాడు నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన తూప్రాన్ ఎస్ఐ శివానందం. గురువారం ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమనికి బయల్దేరిన తూప్రాన్ మాల మహానాడు ముఖ్య నాయకులు కౌన్సిలర్ మామిడి వెంకటేష్, సామల అశోక్ కుమార్, మాల మహానాడు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొరబోయిన ప్రవీణ్ కుమార్, దొంతి రాజేశ్వర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్ లను తూప్రాన్ ఎస్ఐ అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

తూప్రాన్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు తూప్రాన్ రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి గంగమల్లు, మెదక్ ఉద్యాన అధికారి రచన, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ విస్తరణ అధికారులు, తూప్రాన్ మండల రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించ వచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్య వర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని కోరారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ, అంతర

పంటల సాగు కోసం రాయితీ మొత్తంగా 26, 450 సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును. అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు కూలంకషంగా వివరిస్తూ ఎకరానికి 57 మొక్కలు, 9/9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్ధతి ద్వారా నాటుకోవచ్చు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10 నుండి 12 టన్నుల దిగుబడి రావచ్చన్నారు. ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర 20వేల లెక్కన సంవ త్సరమునకు రెండు లక్షలు ఆదాయం వస్తుందన్నారు. ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు లక్ష 60 వేల వరకు పొందవచ్చని మొదటి నాలుగు సంవత్సరాలు పంట రాని దశలో అంతర పంటల ద్వారా ఆదాయాన్ని పొందవచ్చు. ఆయిల్ పామ్ పెట్టిన ఐదు సంవత్సరాల తర్వాత చాక్లెట్ తయారు చేసే పంట ఐన కోకో పంటను కానీ, నీడని తట్టుకొని పెరిగే పంటల సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చు, రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరిగినది. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టా మన్నారు. ఈ సంవత్సరం అనగా 2024-25 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళిక చేసుకోవడం జరిగినదన్నారు, ఇప్పటివరకు 1623 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి ఇప్పటివరకు 283 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలను పెంచడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడిని, లాభాలను పొందాలని అధికారులు రైతులకు సూచించారు.

బి వన్ పార్కు సుందరీకరణకు మున్సిపల్ చైర్మన్ హామీ

ఎన్ఎఫ్సీ నగర్ లోని పలు ప్రాంతాలలో పర్యటించిన పావని యాదవ్

ఘట్ కేసర్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్సీ నగర్ లో ఉన్న బి వన్ పార్క్ ను సందర్శించిన చైర్మన్ ముల్లి పావని యాదవ్. ఇటీవల స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం ఎన్ ఎస్ సీ నగర్ కాలనీలో ఆమే పలు సమస్యలపై స్పందించి పర్యటించారు. పర్యటనలో ఆమె దృష్టికి వచ్చినటువంటి బి1 పార్కును అభివృద్ధి చేయాలని స్థానికులు కోరడం జరిగింది. దీంతో ఆమె సానుకూలంగా స్పందిస్తూ ఖచ్చితంగా ఈ పార్కును అభివృద్ధి చేస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ పార్కులో వాకింగ్ ట్రాకు, ఓపెన్ జిమ్ము ను ఏర్పాటు చేస్తామని వివరించారు. అదేవిధంగా ఎన్ ఎఫ్ సి నగర్ ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి, కమిషనర్ బి చంద్రశేఖర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,మారుతి, స్థానిక నాయకులు లింగాల భూపాల్, జంపాల రమేష్, వరికుప్పల లింగస్వామి, శ్రీకాంత్, బంగారు బాబు, సీనియర్ సిటిజన్ అంబుజం, సోమయ్య, మల్లికార్జున రావు, రాధా, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగించాలి

మొవ్వ, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగించాలని కోరుతూ మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పునర్జించాలి సంక్షేమం పథకాలు అమలు చేయాలి. వైయస్సార్ ప్రభుత్వం దుర్మార్గపు 12 14 మెమోను రద్దు చేయాలని. మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. వైయస్సార్ ప్రభుత్వం తెచ్చిన 12 14 మెమోను రద్దు చేసి సంక్షేమ బోర్డు కొనసాగించాలి. సంక్షేమ బోర్డు నిధులు నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలి. మంజూరు చేసిన క్లెమ్ లు వెంటనే డబ్బులు చెల్లించాలి ఉచిత ఇసుక విధానం దళారుల జోక్యం అరికట్టాలి. వైయస్సార్ ప్రభుత్వం తరలించిన 1281 కోట్లు వెంటనే బోర్డుకి జమ చేయాలి పెండింగ్లో ఉన్న కార్డులు క్లెములు వెంటనే ఇవ్వాలి. బిల్డింగ్ మెటీరియల్ రేట్లు ప్రభుత్వం నియంత్రించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు జరగబోయే ధర్నాను ప్రతి ఒక్క బిల్డింగ్ కార్మికులు జయప్రదం చేయాలని కోరారు.

153వ పోలింగ్ బూత్ బిజేపీ నూతన కార్యవర్గం

అంబర్ పేట, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): బిజెపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా గురువారం అంబర్ పేట డివిజన్ లోని 153 పోలింగ్ బూత్ కు సంబంధించిన నూతన కమిటీని ఏర్పాటు చేశారు. డివిజన్ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా బిజెపి రాష్ట్ర నాయకుడు కన్నె రమేష్ యాదవ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు దాసోజు నాగభూషణం చారి, యశ్వంత్, ప్రేమ్ నగర్ బూత్ కోఆర్డినేటర్ జూలూరు తిరుపతి గుప్తా లు నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 153 బూత్ అధ్యక్షుడిగా ఎస్ సంతోష్ కుమార్ చారి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,భాస్కర్ రెడ్డి,శేఖర్,శంకర్,సాయిబాబా, నాగలక్ష్మి, దివ్య, ఉమా, బాబురావు,రాజ్ కుమార్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు శిక్షణ

నారాయణపేట, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫిడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామంలో రైతులకు ఆయిల్పామ్ సాగుపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తో పాటు ట్రైని కలెక్టర్ గరిమ నరుల, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, సీనియర్ హార్టికల్చర్ సైంటిస్ట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయిలఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఆయిల్ ఫామ్ సాగు పెంచడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరికి బదులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా నిలవకు కోవచ్చు అని తెలిపారు.

మొగిలయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

ఖమ్మం, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లా దుగ్గొండి వాసి, జానపద కళాకారుడు మొగిలయ్య మృతికి బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య గురువారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. బలగం సినిమాలో మొగిలయ్య తన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయటంతో పాటు జానపద కళారంగానికి ఆయన చేసిన సేవలను నామ కొనియాడారు.మొగిలయ్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జానపద కళారంగానికి చిరస్మరణీయమైన వ్యక్తిగా మొగిలయ్య పేరు నిలిచిపోతుందని నామ పేర్కొన్నారు.

అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

శ్రీకాకుళం, డిసెంబరు 19 (నిఘా న్యూస్): ప్రపంచ మేధావి,నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల పార్లమెంటు వేదికగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా దళిత, ప్రజాసంఘాలు ఖండించాయి. పార్లమెంటు వేదికగా అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా పై జాతీయ ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకోవాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశాయి. పార్లమెంటు వేదికగా అంబేద్కర్, అంబేద్కర్ అనడం ఫ్యాషన్ గా మారిందని, అన్నిసార్లు అనడంకంటే దేవుడు పేరు స్మరిస్తే స్వర్గంలో స్థానం దక్కుతుందని అమిత్ షా వ్యాఖ్యానించడం బిజెపి అసలు రంగు బయటపడిందని ఆరోపించారు.బీజేపీ ఫాసిస్టు, నియంతృత విధానానికి నిదర్శనమని,తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని టెక్కలి దళిత,రైతు,ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేసారు.టెక్కలి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రపంచం వ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు స్వేచ్ఛ వాయులు పిల్చుతున్నది అంబేద్కర్ వల్లే అనే వాస్తవాన్ని మర్చిపోకూడదని వారన్నారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు బగాది వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు, కె.యన్.పి.ఎస్ నాయకులు బి.ప్రభాకర్, డిటిఎఫ్

నాయకులు కోత ధర్మారావు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లి ఎల్లయ్య, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కె.కామేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు అనపాన షణ్ముఖరావు, తెలుగు దేశం ఎస్సి సెల్ మట్ట పురుషోత్తము, బెల్లాన దాలయ్య,జొన్న సంజీవరావు,కామయ్య తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికులకు..

ఐడెంటిటీ కార్డులు, ఈపీఎఫ్ ఖాతా నంబర్లు ఇవ్వాలి

జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేష్

సంగారెడ్డి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేష్ జిల్లా సఫాయి కార్మికుల సమస్యలపై సంగారెడ్డి కలెక్టరేట్లో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ వివిధ కార్పొరేషన్ల ద్వారా సఫాయి కార్మికులకు రావాల్సిన ప్రభుత్వ పథకాలను తెలియా జేశారు.వాటిని అమలు చేసి విధానాలు వారి కుటుంబాలకు స్వయం ఉపాధి కల్పించే విధి విధానాలను పేర్కొన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కల్పించే పథకాల ద్వారా రుణాలు పొందేందుకు అవకాశ ఉందని తెలిపారు. వీటితో పాటు, ప్రతి మున్సిపాలిటీలో కార్మికులకు ఐడెంటిటీ కార్డులు, ఈపీఎఫ్ ఖాతా నంబర్లు అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రుల్లో సఫాయి కార్మికులను నియమించి వారికి స్థిరమైన ఉపాధి కల్పించాలి. మహిళా కార్మికుల కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలి. ప్రధానమంత్రి బీమా యోజన పథకంపై అవగాహన కల్పించి ప్రతి కార్మికుడిని ఈ బీమాలో చేర్చాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలను సఫాయి కార్మికులకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవరావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజా రాణి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

గోల్నాక వద్ద రోడ్డు నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

అంబర్ పేట, డిసెంబర్ 19(నిఘా న్యూస్): అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా గోల్నాక వద్ద చేపడుతున్న రోడ్డు ఏర్పాటు పనులు నత్తనడకగా సాగుతూ ఉండడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం గోల్నాక చౌరస్తా నుండి చర్చి వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గత వారం రోజులుగా కాంట్రాక్టర్ తాలూకు మనుషులు ఇక్కడి ప్రధాన రోడ్డును పూర్తిగా తవ్వేశారు. గోతులు తీసి వెంట వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్ రోజుల తరబడి జాప్యం చేస్తున్నాడని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం గోతుల కారణంగా రోడ్డుకు



ఒకవైపు ఉన్న ఇండ్లలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొందని వారు పేర్కొంటున్నారు. ఈ మార్గంలో పాదచారులు సైతం నడవలేని పరిస్థితి ఉందని, వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయని స్థానికులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఏర్పాటు కారణంగా వన్ వేలో వాహనాలు రాకపోకలు సాధించడంతో ట్రాఫిక్ జాం ఏర్పడుతుందని వారు తెలిపారు. రోడ్డు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్న నేషనల్ హైవే అథారిటీ అధికారులు గాని, జిహెచ్ఎంసి గాని పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలని వారు కోరారు.

పబ్బులు బార్లలో పోలీసుల తనిఖీలు

సీపీ ఆదేశాల మేరకు న్యూ ఇయర్ వేడుకల ముందస్తు చర్యలు : ఏసిపి చక్రపాణి

ఉప్పల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): నూతన సంవత్సరం- 2025 వేడుకల నేపథ్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక విధానాన్ని దృష్టిలో ఉంచుకుని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సూచనల మేరకు డీసీపీ మల్కాజ్ గిరి పీవీ పద్మజ పర్యవేక్షణలో మల్కాజిరి ఏసీపీ చక్రపాణి, ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వేవ్ పబ్, ఎస్పీఎం బార్ అండ్ రెస్టారెంట్, సూరపానం బార్ అండ్ రెస్టారెంట్, మయూరి బార్ అండ్ రెస్టారెంట్ల లను డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఉప్పల్ లో బార్లు, పబ్బులు, రెస్టారెంట్లు హోటల్ల లైసెన్సును పోలీసులు తనిఖీ చేశారు. బార్లు పబ్బులలో సౌండ్ పొల్యూషన్ లైసెన్స్, పోలీస్ పర్మిషన్, జీహెచ్ఎంసి పర్మిషన్లను పోలీసులు చెక్ చేశారు. అనంతరం పబ్, బార్లలో మైనర్లకు అనుమతిచ్చి లిక్కర్ సప్లై చేస్తే బార్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.బార్లు, పబ్బులలో గంజాయి డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు

తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. నూతన సంవత్సర వేడుకలు నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కోటేశ్వర్ రావు, మాధవరెడ్డి, డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో బృందావన్ పార్క్ సుందరీకరణ

గౌతమ్ ను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

రామంతాపూర్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): రామాంతపూర్ డివిజన్ గొఖలే నగర్ బృందావన్ పార్కు ను గౌతమ్ అనే యువకుడు తన సొంత నిధులతో రెండు లక్షలు వెచ్చించి పార్కు అభివృద్ధి చేయటానికి తన వంతుగా కృషిచేశారు.గతంలో బృందావన్ పార్క్ అధ్వాన్నంగా ఉండేదని అలాగే రాత్రిలలో మందుబాబులు తిష్ట వేసేవారని, కాలనీలలో చాల ఇబ్బందికరంగా ఉండటం వల్ల ఎలాగైనా బృందావన్ పార్క్ ను బాగుచేయాలని రుద్రశక్తి ఫ్రెండ్స్ టీం నిర్ణయించి అ పార్కుకు లోపల ఉన్న కమ్యూనిటీ హాల్, కాంపౌండ్ వాల్ కు పెయింటింగ్, లైట్లు, కాంపౌండ్ వాల్ చుట్టు మొక్కలు నాటించారు. తను చేసిన మంచిపనిని గుర్తించిన బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు ద్వారా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలవగా ఎమ్మెల్యే గౌతమ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల అర్హుల గుర్తింపు కోసం సర్వే

ఇల్లందు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): బాలాజీ నగర్ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే అర్హులను గుర్తింపు కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్, అధికారులు. ఇందిరమ్మ కమిటీ నాయకులు స్థానిక ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సైదులు, పాయం స్వాతి ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే చేసి లబ్ధిదారులు ఉంటున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కల్తీ రాజు కారోబార్ రాధాకృష్ణ అక్కి ప్రవీణ్ కుమార్ బియ్యాని సంధ్య తురక సావిత్రి పాల్గొన్నారు,

గొర్రెల కాపరులు ముందస్తు అరెస్ట్

సమస్యలపై సమావేశానికి వెళ్తుంటే అరెస్టులా..!

గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య

మద్దూర్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): గొర్రెల కాపరుల సమస్యపై గురువారం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు హైదరాబాదులో నిర్వహిస్తున్న సమావేశానికి వెళ్తుంటే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య యాదవ్ ధ్వజమెత్తారు. గురువారం తెల్లవారుజామున తమ సమస్యలపై హైదరాబాద్ లో నిర్వహిస్తున్న సమావేశానికి వెళ్తున్నారని సమాచారం మేరకు పోలీసులు గొర్రెల కాపర్లను ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. గొర్రెల కాపరులకు రావాల్సిన సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని, తమ సమస్యలపై సమావేశలకు కూడా వెళ్లనీయకుండా ఈ ప్రభుత్వం అరెస్టులు చేయడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు, కొత్తపల్లి మండల అధ్యక్షులు రాజు యాదవ్, మద్దూరు మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

భద్రత కోసం బాలికలు నిర్భయంగా ఫిర్యాదు చేయండి

- ప్రతి మండలంలో పోలీస్ అక్క పేరుతో మహిళ కానిస్టేబుల్
- ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉండాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ముస్తాబాద్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): మహిళలు వేధింపులకు గురైనట్లయితే షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా పోలీస్ అక్కకు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్ లో ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షీ టీం,గంజాయిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని,ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని జిల్లా ఎస్పీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులని చైతన్య పరచాలనే ఉద్దేశంతోనే మన ముస్తాబాద్ మండలం కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు మహిళ రక్షణ, షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పొక్సో ,సైబర్ క్రైమ్స్,గంజాయి ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా షిటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీలు,మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు. విద్యార్థినులు సమస్యలపై నేరుగా మీ పరిధిలోని పోలీస్ అక్కకు పిర్యాదు చేయండని, విద్యార్థినులు భద్రతయే లక్ష్యంగా జిల్లాలో అన్ని మండలాల్లో పోలీస్ అక్క పేరుతో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మొగిలి, ఎస్ఐ గణేష్, షీ టీం ఏ.ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమస్యల పై మంత్రికి వినతిపత్రం

ఇల్లందు డిపోకు నూతన బస్సులు కేటాయించండి: ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని నేడు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు ఆర్టీసీ సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేసిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు బస్ డిపోకు నూతన బస్సులను కేటాయించాలని తద్వారా నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాలకు సైతం రవాణా,కార్గో వంటి సర్వీసులను మరింత వేగవంతం చేసి, ఆదివాసి గిరిజనులకు సైతం సులభతర రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం మహాబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి మూల మధుకర్ రెడ్డి భూక్యా ప్రవీణ్ నాయక్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

మేడ్చల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మునిసిపల్ చైర్ పెర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డితో కలిసి 7,8 వార్డులలో పర్యటించి సర్వేను పకడ్బందీగా చేయాలని, ధరఖాస్తుదారులు ఖచ్చితమైన వివరాలు సర్వేయర్లకు సమర్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను డిసెంబర్ 31 వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

రాజ బొల్లారం తండాలో పశు వైద్య శిబిరం

మేడ్చల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): మేడ్చల్ మండలం రాజబొల్లారం తండా గ్రామంలో టీజీఎల్ డిఏ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు చూడి పరీక్ష, గర్భకోశ వ్యాధి చికిత్స, ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ చేయడం, దూడలకు నట్టల మందులు, సాధారణ చికిత్స వంటివి నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపశుసంవర్ధక శాఖ డాక్టర్ గురుమూర్తి గోపాలమిత్ర, రహమతుల్లారామకృష్ణ, అసిస్టెంట్స్ బి.గణేష్, బి.శ్రీను, డి.తిరుపతి, రైతులు,గోపాల్, మంగ్య నాయక్ ఎం.ప్రకాష్, ఎం.రమేష్, ఎం.రాజు, లక్ష్మణ్, తిరుపతి, ఎం.గోపాల్, ఎం.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కారా?నా కాలనీలో రోడ్డు పనులు ప్రారంభం

అడ్డగూడూరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండలం కేంద్రం కారా?నా కాలనీలో సీసీ రోడ్డు పనులు టిపిసిసి నాయకులు బాలెంల సైదులు, మార్కెట్ డైరెక్టర్ విద్యాసాగర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు దశాబ్దాలుగా పాలించి ఎన్నో ఏళ్ల నుండి ఉన్న సమస్య రోడ్డును ఎన్నిసార్లు బిఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలే, ఈ పరిస్థితుల్లో మన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే తక్షణమే సిసి రోడ్డు మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కురాకుల యాదగిరి,గోలి రాంరెడ్డి,గుత్త వినోద,మాజీ ఎంపీటీసీ గుడెపు యాదగిరి,మహిళా మండలి నాయకురాలు దాసరి వీరలక్ష్మి, పసునూరి లక్ష్మి,మెతుకు ముత్తమ్మ, ఆసర్ల బీరుమల్లు,పెద్ద గూడెపు యాదగిరి,దప్పు మల్లేష్,తాళ్లపల్లి పున్నం,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల పవన్,దప్పు వెంకన్న,భయ్య బిక్షం, నారబోయిన లింగస్వామి, కొక ఉమేష్,బాలెంల మహేందర్,బండ నరేందర్,పొలెపాక ఉపేందర్, బాలెంల జీవన్,ఊడుగు మల్లేష్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెరుమాండ్ల నిఖిల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు అంబికా నగర్ కాలనీలో గురువారం కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి కాలనీ వాసులతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల పరిశీలన, నూతన బోరును పార్కు స్థలంలో వేయించారు. ఈ కార్యక్రమములో కాలనీ జనరల్ సెక్రటరీ చెట్టుపల్లి అంబేద్కర్ వెంకటేశ్వర్లు,వెంకట్ ,రాములు, యాకయ్య, చంటి, భద్రయ్య,ప్రవీణ్ తదితరుల పాల్గొనారు.

-అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్):

చేంజ్ మేకర్ అవార్డుకు ఎంపికైన వాణి కుమారి

ఘట్ కేసర్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రం నుంచి చేంజ్ మేకర్ గా పోచారం మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న డి వాణి కుమారి ఎంపికయ్యారు. సి ఎస్ ఈ సెంటర్ ఆఫ్ సైన్స్, ఎన్విరాన్మెంట్ వారు ఢిల్లీలో నిర్వహించిన చేంజ్ మేకర్ కౌన్ క్లేవ్ ప్రోగ్రాంలో తెలంగాణ రాష్ట్రం నుంచి 20 మున్సిపాలిటీలను ఎంపీక చేశారు. అందులో పోచారం మున్సిపాలిటీకి చెందిన సానిటరీ ఇన్స్పెక్టర్ డి వాణి కుమారికి ఈ అవార్డును దక్కడం పట్ల చైర్మన్ బోయపల్లి కొండ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డును సిల్వర్ హెూల్ ఇండియన్ హబిటాట్ సెంటర్ లో సి ఎస్ ఈ డైరెక్టరల్ జనరల్ సునీత నుండి అందుకోవడం జరిగినట్లు డి వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ రూపమిశ్రా మినిస్టర్ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్ మోహ చీఫ్ గెస్ట్ గా పాల్గొనడం జరిగిందని తెలిపారు.

మహిళలకు డ్రైవింగ్ లో శిక్షణ

శిక్షణ తరగతులను ప్రారంభించిన ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి

అంబర్ పేట, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): మహిళలు స్వశక్తితో ముందుకు సాగి అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి అన్నారు. డీఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సయోధ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద మహిళలకు డ్రైవింగ్ స్కూల్ ఫర్ వుమెన్ స్కిల్ ట్రైనింగ్ ను నిర్వహిస్తున్నారు. గురువారం అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, అంబర్ పేట సర్కిల్ డీపీఓ రజితలు ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మహిళలకు కొత్త కొత్త నైపుణ్యాలను నేర్పిస్తూ వారికి మంచి జీవితాన్ని అందిస్తున్న సయోధ్య స్వచ్ఛంద సంస్థ కృషినిఅభినందించారు. డ్రైవింగ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు వారు సొంతంగా వాహనాలు కొనుక్కోవడానికి డిస్కౌంట్, బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించడానికి పూర్తి సహకారం అందజేస్తానని తెలిపారు. డీపీఓ రజిత మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల ద్వారా కూడా మహిళా శక్తి స్కీమ్ కింద లోన్లు డౌన్ పేమెంట్ కోసం ఇవ్వడం జరుగుతుందన్నారు. సంస్థ అధ్యక్షురాలు మృదుల వేములపాటి మాట్లాడుతూ మొదటి విడతగా 50 మంది మహిళలకు టూ వీలర్ డ్రైవింగ్ శిక్షణ, 30 మంది మహిళలకు ఆటో డ్రైవింగ్ లో,20 మంది మహిళలకు కారు డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు. మహిళలకు జీవనోపాధిని, ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా డ్రైవింగ్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డాక్టర్ మౌనిక, మెడికల్ ఆఫీసర్ రాచకట్ల దేవేందర్, పూస వసంత, భారతి, కో-ఆర్డినేటర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హక్కులను అడిగితే అరెస్టుల బహుమానం

మాల మహానాడు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సత్యనారాయణ

మేడ్చల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు గురువారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండగా మేడ్చల్ పోలీసులు మాల మహానాడు నాయకులను సంఘ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేశారని అన్నారు. తమ హక్కులను తాము అడిగితే తప్పేంటని మాల మహానాడు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఉద్దండపురం సత్యనారాయణ ప్రశ్నించారు. తమ అరెస్టు అప్రజాస్వామికం అన్నారు. పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టారని కానీ పార్లమెంటులో కేంద్ర మంత్రి అమిత్ షా మాత్రం భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి అంబేద్కర్ పేరును అవహేళన చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పేరిట అన్న తమ్ముల్లాగా కలిసి ఉండే మాల, మాదిగల మధ్య ప్రభుత్వాలు చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ హామీని వెనక్కి తీసుకోవాలని లేదంటే నేడు అసెంబ్లీ ముట్టడి పిలుపులాగే రానున్న రోజుల్లో పార్లమెంటు భవనాన్ని ముట్టడి చేస్తామని మేడ్చల్ మాల మహానాడు నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర క్రమ శిక్షణ కమిటి చైర్మన్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఉప్పరి మహేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు అందజేసిన రోటరీ సభ్యులు

నరసరావుపేట, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక వినుకొండ రోడ్డులో ఉన్న రోటరీ కమ్యూనిటీ భవనంలో గురువారం నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఆర్డీవో కె.మధులత, రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ తాళ్ళ రాజా శేఖర్ రెడ్డి,రోటరీ క్లబ్ అధ్యక్షులు కపిలవాయి రాజేంద్ర ప్రసాద్,ట్రేజరర్ కట్టమురి ఆంజనేయులు, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ యస్.కె. జిలానీ మాలిక్, డైరక్టర్స్ జమ్ముల రాధాకృష్ణ, పాశం కృష్ణ రావు, మద్ది కిషోర్ శెట్టి,కాకుమాను రాఘవరావు,పోటు అచ్యుత్,రోటరీ సర్వీస్ ప్రాజెక్ట్ డైరక్టర్ మునిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కె.మధులత మాట్లాడుతూ నరసరావుపేట రోటరీ క్లబ్ వారు పేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. నరసరావుపేట రోటరీ క్లబ్ వారు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మహిళలకు స్వయం ఉపాధికి పనికొచ్చే కుట్టు మిషన్ లు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలో మహిళలు ఆర్థికంగా బలపడి స్వతంత్రులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వపాటు రోటరీ సంస్థ ఒకటన్నారు. ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి, ఎవరి పైన ఆధారపడవలసిన అవసరం లేకుండా చేసేందుకు ప్రభుత్వాలతో పాటు, రోటరీ సంస్థ ప్రయత్నిస్తుందని, ఇందుకోసం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం అభినందించ దగ్గ విషయనీ, ఇలాగే ఇంకా ఎన్నో మంచి సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ వారు నిర్వహించాలన్నారు. రోటరీ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం ద్వారా 22 మందికి ఉచితంగా కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం జరిగిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మహిళలకు అనేక రకాల ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే శిక్షణ కేంద్రాలను పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రాంతంలో ఏర్పాటు చేయాలని,మహిళలు స్వయం శక్తితో ఎదగాలనదే ప్రభుత్వాలతో పాటు రోటరీ చేయూత ఇస్తుందని, మహిళా సాధికారత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు రోటరీ సభ్యులు కూడా కృషి చేస్తారని పేర్కొన్నారు.

పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ

అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని చైర్ పర్సన్ పండుగల జయశ్రీ అన్నారు. గురువారం పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 25 ఎజెండా అంశములపై చర్చించి ఆమోదించినట్టు చైర్పర్సన్ తెలిపారు. జాతీయ రహదారి - 65 పెద్దఅంబర్ పేట్ పసుమాముల రోడ్డు దగ్గర, లక్ష్మారెడ్డి పాలెం హనుమాన్ గుడి దగ్గర లిఫ్ట్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించడానికి ఎన్ హెచ్ ఎ ఐ వారికి ప్రతిపాదనలు పంపించడానికి కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్స్ సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

టీవీఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాలెంల నరేందర్ మహారాజ్

అడ్డగూడూరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): పార్లమెంట్ లో రాజ్యాంగం ద్వారా పదవులు పొందిన అమిత్ షా భారత అత్యున్నత పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ ని అవమానించడం దేశ ప్రజల గౌరవాన్ని అవమానించడం అని తక్షణమే అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని టీవీఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాలెంల నరేందర్ మహారాజ్ డిమాండ్ చేశారు.

ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ధర్మపురి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలోని సాధన జూనియర్ కళాశాలలో పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) స్థాపించిన ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర ఐ హాస్పిటల్ ఇన్చార్జ్ పరికిపండ్ల రామ్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 300 మందికి కంటి పరీక్షలు చేసినట్లు ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు తెలిపారు. ఇందులో 150 మందికి కంటి సమస్యలు ఉన్నవారిని హైదరాబాద్ నర్సింగిలోని శంకర్ ఐ విజన్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సీఈవో అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, డిప్యూటీ సీఈవో కీర్తి నాగార్జున, హాస్పిటల్ ఇంచార్జ్ పరికిపండ్ల రామ్, ధర్మారం ఇంచార్జ్ మామిడిశెట్టి శ్రీనివాస్, వెల్గటూర్ ఇంచార్జ్ గోపతి జనార్దన్, మంచిర్యాల్ ఇంచార్జ్ ముంగల మహేష్, సీనియర్ వాలంటీర్లు తిరుపతి, మహేష్ పటేల్, సాయవేని సతీష్, బొమ్మేన రమేష్, చంద్రశేఖర్, కన్నం వెంకటేష్, కన్నం పవన్, సంఘ వెంకటగిరి, కళాశాల ప్రిన్సిపాల్ గాజనవేణి కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఉప్కమల్ల నారాయణ, హాస్పిటల్ డాక్టర్ల బృందం, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరులో జరిగిన పుట్టినరోజు వేడుకలు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఆధ్వర్యంలో బెల్లంకొండ చంద్రాజు పాలెం దేవల జయరాజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొని దేవల జయరాజును ఆశీర్వదించారు.

-బెల్లంకొండ, డిసెంబర్ 19 (నిఘా న్యూస్):

సిపిఐ శతజయంతి ఉత్సవాల గోడ పత్రిక విడుదల

అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): భారత స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం ఆత్మ బలిదానాలు చేసి జైలు జీవితాలు గడిపిన వీర చరిత్ర కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 26న జరిగే ఉత్సవాల వాల్ పోస్టర్ ను గురువారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి రావి నారాయణరెడ్డి కాలనీ -3లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు భూములు పంచాలని ప్రభుత్వ ఎజెండాగా మార్చిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదని అన్నారు. శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని దేశంలో

నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నల్ల డబ్బును తీసుకువచ్చి పేదవాళ్లకు జీరో అకౌంట్ లో 15 లక్షలు వేస్తామని వేయలేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని ధరలు నియంత్రించలేదని ఇవన్నీ చేయకపోగా వైశమ్యాలు రెచ్చగొట్టి మత రాజకీయాలు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తూ జెమిలీ ఎన్నికలు తీసుకువచ్చి రాష్ట్రాల హక్కులను హరించే విధంగా చేయడం దుర్మార్గం అని అన్నారు. ఈ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, వేషాల నరసింహ, చిలుకూరి పుల్లయ్య, ధూపం నిరంజన్,పొన్నాల యాదగిరి, నారాయణరెడ్డి, ఏఐ వైఎఫ్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, వినోద్ నాయక్, వీరేష్, సైదులు ముదిరాజ్, వట్టి నవనీత, దేవమ్మ, సావిత్రి, నరేష్, భాను, తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగంలో.. కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సబిత

జై గట్టు మైసమ్మ తల్లి ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు

ఘట్ కేసర్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): రవాణా రంగంలో కార్మికులు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో జై గట్టు మైసమ్మ తల్లి ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ యూనియన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఘట్కేసర్ మండల సిఐటియు సీనియర్ నాయకురాలు ఎన్ సబిత అన్నారు. ఘట్కేసర్ మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సబిత అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వెల్ఫర్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా నాయకులు బంగారు నర్సింగ్ రావు పాల్గొని మాట్లాడుతూ ఘట్కేసర్ ప్రాంతంలో ఉన్న ఆటో ట్రాలీ డీసీఎం మొదలగు వాహనాల డ్రైవర్ల సంక్షేమ పథకాలను అమలు చేయడంలో చురుకైన పాత్ర సిఐటియు పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా

డ్రైవర్ ఎదుర్కొంటున్నటువంటి ఆర్టిఐ అధికారుల నుంచి వేధింపులు అరికట్టేలా చూడాలని స్థానిక సిఐటియు నాయకులకు తెలిపారు. ప్రైవేటు యాప్స్ నియంత్రించి కేరళ మాదిరిగా ప్రభుత్వ యాప్ ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు విధిస్తున్నటువంటి భారీగా చలన్ లు తగ్గించాలని కోరారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూంలో అవకాశం కల్పించాలని కోరారు. ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికుల సమస్యలపై రాష్ట్ర అసెంబ్లీతో పాటు పార్లమెంటులో సమగ్రమైన చర్చ జరపాలని కోరారు. అనంతరం సిఐటియు మండల కార్యాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గట్టు మైసమ్మ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షుడు చెరుకు శ్రీకాంత్ గౌడ్, ఎన్ శరవందా, పి.కృష్ణారెడ్డి, ఎం.మల్లేష్, చెరుకు శేఖర్, పలనాటి ఆనంద్, రాజశేఖర్, పాప, డి.సురేష్ నడికుడి బాలరాజ్ లింగస్వామి, గణేష్, బంటి, బాపిర్, మల్లేష్, ఎండి.అలీ, కుమారస్వామి, దేవరాజ్, ఎన్.శ్రీనివాస్, జయంత్ రెడ్డి, వెంకటయ్య, సిరకాశి రావు, బి స్వామి, కె.నర్సింగ్ రావు, చింతపల్లి వెంకటేష్, సత్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంలో 80 శాతం ఉద్యోగాలు ఖాళీ

- జాబ్ క్యాలెండర్ ప్రకారం ఖాళీల భర్తీకి కృషి
- వేములవాడ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

వేములవాడ, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడలో మినీ స్టేడియం కావాలని డిమాండ్ ఉందని స్టేడియం మంజూరుంకు కృషి చేస్తానని కరీంనగర్ - ఆదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం వేములవాడ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతకుముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని తెలంగాణ తల్లికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని లైబ్రరీ ని బలోపేతం చేస్తూ సెంట్రల్ లైబ్రరీగా మార్చుతానని వెల్లడించారు. నిరుద్యోగ యువత కు ఉద్యోగ రూపకల్పనలో ముందుంటానని.. ప్రతి మనిషికి చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి ఉన్నట్లయితే యువత ప్రయోజకులవుతారని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో గత 100 రోజుల నుండి పర్యటించానని, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో 80 శాతం ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీకి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు రాక పోవచ్చు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు. బీఈడీ డిఈడ్ యువతకు తన సొంత నిధులతో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ అందిస్తున్నట్టు వెల్లడించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ముందున్న యువత ఓటింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, పరుశురాం, జితేందర్ రెడ్డి, శ్యాంసుందర్, వి.సతీష్ కుమార్, బాలచందర్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి కురుమూర్తి

పెబ్బేరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలని,అత్యధిక జనాభా ఉన్న బీసీ విద్యార్థుల విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి కురుమూర్తి అన్నారు. ఈ సందర్భంగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. పక్క రాష్ట్రం అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ 20వేల రూపాయలు అందిస్తుందని,కర్ణాటక ప్రభుత్వం 15వేల రూపాయలు అందిస్తుందని, మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 5,500 రూపాయలు ఇస్తున్నారని, ఇలాంటి ఇబ్బందుల్లో విద్య ఎలా ముందుకు సాగుతుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని

డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ పెంచాలని వారు కోరారు.స్కాలర్షిప్ విడుదలలో విద్యార్థుల సర్టిఫికెట్స్ కి సంబంధం లేకుండా అందించాలని వారన్నారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కలెక్టర్ వారు కోరారు.కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు కౌసల్య అంజి,గొడుగు బాలరాజు,కాశిం,కృష్ణ,గిరి రాజా చారి పాల్గొన్నారు.

స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

సిద్దిపేట, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): జిల్లాలోని షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం నుండి ఎస్సి, ఎస్, టి, కులాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి స్వయం ఉపాధి పథకాలకు ఆయా బ్యాంకుల అధికారులు బాసటగా నిలిచి వారిని అభివృద్ధి బాటలో తీసుకెళ్లి ఆదుకోవాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ బ్యాంకర్లతో అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలోనీ ఐడిఓసి సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు హాజరైన్నారు. ఈ సమావేశనికి జిల్లాలోని ఆయా బ్యాంకు ఉన్నంతధికారులు హాజరైన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్,టి,కులాలే కాకుండ అర్హులైన బీ సి మైనార్టీ కులాల లబ్దిదారులకు నిర్దేశిత లక్ష్యం మేరకు స్వయం ఉపాధి రుణాలను అందివాలని అన్నారు. అదేవిదంగా కేంద్ర, రాష్ట్రలకు సంభందించిన పథకాలతో పాటు వ్యక్తిగత స్వయం ఉపాధి రుణాలకు కూడా ప్రాధాన్యతనిచ్చి ఆదుకోవాలని అన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర, వ్యాపార, ఎంఎస్ ఎంఇ ఋణాలను అందించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు అనుసంధానంతో 895.69కి గాను 643 కోట్ల రుణాలను అందించినట్లు తెలిపారు. త్వరలో హరిహులైన లబ్దిదారులకు మరిన్ని రుణాలను ఇచ్చి పూర్తి చేసేలా కృషి చేస్తానని జిల్లా లిడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఆర్ సెటి ఒక వరమని సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల ఆర్ సెటి లో 10 నుండి 60 రోజుల వ్యవదితో వివిధ రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి రుణాలను కూడా అందించడం కూడా జరుగుతుందన్నారు. కనుక బ్యాంకు అధికారులే మీ వద్దకు వచ్చి గ్రామీణ నిరుద్యోగులకు ఆర్ సెటి గురించి తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్ డి ఎం అధికారి హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా పరిశ్రమల అధికారి గణేష్, నాబార్డ్ ఏజిఎం నిఖిల్, ఆర్ సెటి డైరెక్టర్ రాజలింగం, వివిధ బ్యాంకుల ఆర్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యతిరేకులు బీజేపీ నేతలు

నెరేడ్ మెట్ చౌరస్తాలో కేంద్ర దిష్టి బొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

మల్కాజిగిరి. డిసెంబర్ 19 (నిఘా న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ సమావేశాల్లో అమిత్ షా మాటలపై అన్ని వర్గాల నుండి పెద్ద నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం నెరేడ్ మెట్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష



కోరుకొండ, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సు లని సమర్థవంతంగా చేపట్టి ప్రజల సమస్యలకి పరిష్కారం అయ్యే విధంగా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం కోరుకొండ మండలం రఘవాపురం గ్రామ రెవెన్యూ సదస్సు వివరాలను సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో డిసెంబరు 12 నుంచి జనవరి 8 వరకూ గ్రామ రెవెన్యూ సదస్సు లని నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించే సమయంలో రెవిన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. ఆయా గ్రామాలకు చెందిన భూ సంబంధ రికార్డులను అందుబాటులో ఉంచి, అర్జీ దారులకు సంతృప్తి చెందేలా వివరాలు తెలియ చెయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 101 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి. ప్రజల నుంచి 1235 అర్జీలు స్వీకరించి వాటిలో 183 పరిష్కరించినట్లు తెలిపారు. అర్జీలు పరిష్కార విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. కోరుకొండ తహశీల్దారు వి సుస్వాగతం వివరాలు తెలియ చేస్తూ, మండల పరిధిలో గురువారం 12 మంది అర్జీలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 49 అర్జీలను స్వీకరించినట్లు పేర్కొన్నారు.

దమ్మపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

దమ్మపేట, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): దమ్మపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ను ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దమ్మపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో దమ్మపేట ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. ఈ సమావేశంలో దమ్మపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు అక్కం. సత్యనారాయణ ను ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా కౌలూరి.వినోద్ కుమార్ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దమ్మపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ కి మండల వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ప్రకటించారు, సమన్వయ కమిటీ సభ్యులు, అదప లచ్చయ్య(దొర), రావు శ్రీధర్, పిట్టల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తోట మల్లేశ్వరరావు, కోశాధికారి రొయ్యల బాబురావు, సహాయ కార్యదర్శి గట్ల శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కార్య నిర్వహక సభ్యులు రావూరి రవిశంకర్, తాలూరి ప్రవీణ్,పునుగుపాటివెంకటేశ్వరరావు, గాజుబోయిన శ్రీనివాసరావు, దొడ్డ వినోద్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రకృతి వనంను ధ్వంసం చేసిన వారిపై చర్యలకు డిమాండ్

అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు

పెబ్బేరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): పెబ్బేరు పట్టణంలోని మాస్టర్ మైండ్ స్కూలు మరియు జర్నలిస్టు కాలనీ పక్కల ఉన్న పకృతి వనము(ట్రీ పార్కు)ను బుధవారం రాత్రి పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు ధ్వంసం చేయడం జరిగిందని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎలాంటి అనుమతి లేకుండా చేసిన దుశ్చర్యను తెలియజేస్తూ కలెక్టర్ కి పెబ్బేరు పట్టణ అఖిలపక్ష నాయకులు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గౌనీ వేమారెడ్డి,అఖిలపక్ష నాయకులు బుర్రమోని రాములు యాదవ్,కొంతం దయాకర్ రెడ్డి,గౌని యుగంధర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు,యువ నాయకులు చెలిమిల్ల శివ,అన్నే శ్రీకాంత్, గోనెల అరవింద్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

బెల్లంకొండ, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): సంఘ సేవకుడు శిఖా శాంసన్ ఆధ్వర్యంలో క్రిస్టమస్, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పల్నాడు జిల్లా మండల కేంద్రంలోని అనంతవరం గ్రామంలో ఎస్ టి కాలనీ నందు వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాంసన్ అందరికీ ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంసన్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ప్రేమ, కరుణ, దయ , నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించటం అనేవి క్రీస్తు మార్గం అని పేర్కొన్నారు. క్రైస్తవులు సమాజంలో దీనులైన వారికి దాన ధర్మాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పండ్లు కేకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రిక,సలోమాను తదితరులు పాల్గొన్నారు.

బిజెపి బూత్ అధ్యక్షుల ఎన్నిక

వరంగల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో బిజెపి 40 వ డివిజన్ అధ్యక్షులు ఆకుతోట రాజు ఆధ్వర్యంలో గురువారం నూతనంగా బూత్ అధ్యక్షులను మరియు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. నూతన బూత్ అధ్యక్షులుగా 176వ బూత్ అధ్యక్షులు ఆకుతోట కిరణ్,177వ బూత్ అధ్యక్షులు ఆకుతోట సాయి, 178 వ బూత్ అధ్యక్షులు చీర అశోక్, 179 వ అధ్యక్షులు చీరాల అశోక్,180 వ బూత్ అధ్యక్షులు అడ్డగట్ల కిషోర్, 181 వ బూత్ అధ్యక్షులు కుసుమ శీను, 182వ బూత్ అధ్యక్షులు ఆవునూరి లింగమూర్తి,183 వ అధ్యక్షులుగా బడుగు రాము, 193వ అధ్యక్షులుగా లింగ బత్తుల రంజిత్, 194వ బూత్ అధ్యక్షులుగా క్షీరసాగరపు రవినాథ్, 195వ బూత్ అధ్యక్షులుగా మేడిపల్లి దేవేందర్,198వ బూత్ అధ్యక్షులుగా తౌటు జ్ఞానుదేవ్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు, మాచర్ల దీన్ దయాల్, బైరి నాగరాజు, గోగికార్అనిల్, మందాటి సందీప్, తాటిపాముల శరత్, ఆవునూరి సంతోష్ కుమార్ లతోపాటు స్థానిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో మహిళా పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): పలమనేరులో రెండు రోజులపాటు జరిగిన రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024-25 లో తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఓవరాల్ గేమ్స్ ఛాంపియన్ గా నిలిచింది.ఖో ఖో,టేబుల్ టెన్నిస్ సింగిల్స్,డబుల్స్,చెస్,బాడ్మింటన్ డబుల్స్ లో విన్నర్స్ గా,వాలీబాల్ రన్నర్స్ గా, షాట్ పుట్ లో రన్నర్ గా, రన్నింగ్స్ 100 మీ థర్డ్, 200 మీ సెకండ్, 400 మీ సెకండ్, త్రిబుల్ జంప్ లో థర్డ్ ప్లేస్ లో ఇలా అన్ని క్రీడాంశాలలో ప్రతిభ చాటి ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచింది. విజయం సాధించిన విద్యార్థులను టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ వై.నాగరాజు నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అసుంత, కళాశాల సిబ్బంది అభినందించారు.

కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ ఘన నివాళులు

నిజాంపేట్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా కొత్తపల్లి లో కొరివి కృష్ణ స్వామికి ఘన నివాళులర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు నిమ్న కులాల బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేశారు. సాంఘిక ఆర్థిక విద్య కోసం కృషి చేశాడు అని తెలియజేశారు. అలాగే మొదటి ముదిరాజ్ మహాసభకు అధ్యక్ష వహించాడని పేర్కొన్నారు. హైదరాబాద్ మేయర్ గా సేవలందించారని తెలియజేశారు.

సంపద సృష్టి అంటే అప్పులు, ధరల పెంపేనా..!

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): సంపద సృష్టి అంటే అప్పులు, ధరల పెంపేనా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంపద సృష్టి అని చెప్పి అప్పులు చేస్తోందని, ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకపోగా, వరదలు వస్తే ప్రజలను ఆదుకోవడంలో విఫలమయ్యారని, ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలతో పాటు ప్రస్తుతం సంక్రాంతి కానుకగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను విపరీతంగా పెంచనున్నారని విమర్శించారు. ఎన్నికల

సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన ఫించన్లను అందిస్తామని తెలిపారని, కానీ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా ఇంతవరకు నూతన ఫించన్ల మంజూరు విషయం అటుంచితే వున్న ఫించన్ దారులలోనే బోగస్ ఫించన్ల పేరుతో చాలా వరకు తగ్గించడం సరికాదని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బోగస్ ఫించన్లు చేర్చారని తెలిపి దాదాపు 2009 నుండి 2024 వరకు చేరిన లబ్ధిదారులలో కోత విధించడం సమంజసమా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో పిల్లలు ప్రైవేట్ ఉద్యోగస్థులైతే వారిని తల్లిదండ్రుల రేషన్ కార్డు నుండి వేరు చేసే అవకాశం కల్పించి, తల్లిదండ్రులకు ఫించన్ అందించామని, ఏ విపత్కర పరిస్థితి ఎదురైనా 1వ తేదీనే ఫించన్లు పంపిణీ చేశామని, 65 సంవత్సరాల ఫించన్ దారుల వయస్సు 60 సంవత్సరాలకు తగ్గించామని, నిష్పక్షపాతంగా ఫించన్లు మంజూరు చేశామని వివరించారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చెప్పిన మాటలు నీటి మూటలే అని ప్రజలకు స్పష్టమైందని వివరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ఫించన్ల తొలగింపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన సంవత్సరంలో నూతన ఫించన్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, గరిశపాటి లక్ష్మిదేవి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు భీమునిపల్లె నాగరాజు, మహిళా నాయకురాళ్ళ పార్వతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ముండ్ల పొదల్లో పలమనేరు పశువుల ఆసుపత్రి

పలమనేరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): పలమనేరు పట్టణంలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారిలో గల ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ వెటర్నరీ హాస్పటల్ నందు ముండ్ల పొదలో అధికారులు ప్రభుత్వ పశువుల ఆసుపత్రి తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. పేరుకే పశువుల ఆసుపత్రి కానీ అక్కడ శుభ్రత కరువైంది. నిర్లక్ష్య ప్రాయంగా ఆసుపత్రి పరిసరాలు మొత్తం పిచ్చి మొక్కలు, ముండ్ల పొదలు దర్శనం ఇస్తున్నాయంటే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో తెలుసుకోవచ్చు పలమనేరు మండల పరిధిలో ప్రభుత్వ పశువుల ఆసుపత్రి ఆధ్వర్యంలో పశువులకు చికిత్స అందించడంలో కూడా పలుచోట్ల చేతివాటం కూడా జరిగిందని విమర్శలు వస్తున్నాయి ప్రభుత్వ పశువుల ఆసుపత్రి సిబ్బంది కంటే ప్రైవేటుగా వెటర్నరీ చేసినవారికి పశువులు మేపేవారు సమాచారమిచ్చి చికిత్సకి తీసుకుంటున్నారని

సమాచారం కూడా ఉంది. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం నుంచి వచ్చే పశువుల చికిత్సకు ఉపయోగించాల్సిన మందులు సైతం పక్కదారి పడుతున్నాయని విమర్శలు వస్తున్న తరుణంలో ఇలా ప్రభుత్వ పశువుల ఆసుపత్రి ప్రాంగణం చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో నిండి ఉండడంతో అధిక సంఖ్యలో పాములు బెడద ఉందని ఆసుపత్రి ప్రాంగణం సమీపంలో నివాసం ఉన్న వారు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రహరీ గోడ లేక పోవడంతో నిత్యం ఆకతాయిలు ఆసుపత్రి ప్రాంగణంలోనే మద్యం సేవించడం, అసాంఘిక కార్యక్రమాలు చేయడం కూడా జరుగుతుందని స్థానికులు తెలుపుతున్నారు మరి ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు పర్యవేక్షణ చేసి నిర్లక్ష్యప్రాయంగా ఉన్న వారిపై చర్యలు తీసుకుంటారు లేదో చూడాల్సి ఉంది.

మొక్కలను అందజేసి.. సాగుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది

ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

మద్దూర్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫిడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తో పాటు ట్రైని కలెక్టర్ గరిమ నరుల , జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, సీనియర్ హార్టికల్చర్ సైంటిస్ట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయిలఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఆయిల్ ఫామ్ సాగు పెంచడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరికి బదులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు. రైతులకు ఉచితంగా మొక్కలు అందజేసి సాగుకు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతులు అవగాహన పెంచుకొని ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా మన ప్రాంతంలో పామాయిల్ తయారు చేసే యూనిట్లను కూడా నెలకొల్ప వచ్చన్నారు. రైతు విద్యాసాగర్ మాట్లాడుతూ ఒకటిన్నర

ఎకరాలలో మొక్కలు వేశామని తెలిపారు. మరో రైతు మాట్లాడుతూ ఖమ్మం రైతును ఇక్కడకు వచ్చి మొక్కలు తీసుకుపోతున్నారని తెలిపారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పది ఎకరాలు ఆయిల్ పాము సాగు చేసే రైతుకు వారానికి పాతికవేల ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి సురేష్, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి,డిప్యూటీ మేనేజర్ జె.సత్యనారాయణ, జిల్లా అధికారి చంద్రశేఖర్,ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి అధికారి సమీనా హాజరయ్యారు.

హాస్టల్స్ లో తలుపులు లేని బాత్ రూమ్ లు

హాస్టల్స్ మరమ్మత్తులు జనవరిలోపు పూర్తి చేయాలి

తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): నగరంలోని ఐదు సాంఘీక సంక్షేమల హాస్టల్స్ లో మరమ్మత్తులు జనవరి నెలలోపు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి సంక్షేమ హాస్టల్స్ లో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక చెన్నారెడ్డి కాలనీలోని హాస్టల్స్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం పరిశీలించారు. మొదటగా ఎస్సీ బాలికల హాస్టల్ ను పరిశీలించగా హాస్టల్ ఫ్లోరింగ్ పెచ్చులు ఊడి ఉండటాన్ని గమనించారు. అలాగే హాస్టల్ లోని ఏ ఒక్క బాత్ రూం కు తలుపులు లేకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాల్ లోకి మూత్రవిసర్జన వాసన కొడుతుండటం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వాడిన కూరగాయలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ తాజా కూరగాయలనే వాడాలని ఆయన ఆదేశించారు. కాగా గర్ల్స్ హాస్టల్ ఆవరణలో ఖాళీ మందు బాటిల్ ఉండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే బిసి హాస్టల్ లను ఆయన పరిశీలించారు. హాస్టల్ లో అందుతున్న వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని వార్డ్స్ ను ఆయన ఆదేశించారు. హాస్టల్స్ అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నలభై లక్షలా డెబ్బయ్ వేలు

విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. జనవరి నెలాఖరకు హాస్టల్స్ లోని అన్ని మరమ్మత్తులను పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ నరసింహాచ్చారి, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, కేవి రమణ,ఆదిలక్ష్మీ, రాధిక, గణేష్,సుబ్రమణ్యం, నారమల్లి ప్రకాష్, జనసేన నాయకులు పనతల వెంకటేష్, విజయ్ రాయల్, కీర్తన, బాబ్జీ, కెఎంకే లోకేష్, ఆముదాల వెంకటేష్, సుబ్బారావు, కుమార్, రవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం నాటి బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): ఆదివారం నాటి బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లాలోని బలిజ కులబాంధవులకు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టిడిపి నేత బాలి శెట్టి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక హోమస్ పేట లోని బలిజ సంఘీయుల కార్యాలయానికి ఆయన విచ్చేయగా ఆయనకు శాలువ పూలమాలలతో బలిజ సంఘం నాయకులు స్వాగతం పలికారు. అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కడప నగరంలో ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు మేడా మల్లికార్జున భవన్ నందు జరగనున్న బలిజ సంఘీయుల సమావేశానికి జిల్లా వ్యాప్తంగా బలిజ సంఘీయులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభను ఉద్దేశించి కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కడపకు విచ్చేయునున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ బలిజ భవనాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం జిల్లాలో రాజకీయపరంగా బలిజలకు ప్రాధాన్యత తగ్గిందని, గతంలో ఇదే టిడిపి ప్రభుత్వ హయంలో జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండగా ప్రస్తుతం కేటాయించిన ఒక్క స్థానాన్ని కూడా బలిజ సంఘీయులు దగ్గరుండి ఓడించటం ఆయన తప్పుపట్టారు. బలిజ సంఘీయులందరూ సంఘటితంగా ముందుకు వెళ్లి ఈ.డబ్ల్యూ.ఎస్ (ఎకనమికల్లీ వీకర్ సెక్షన్) కుల ప్రాతిపదిక నెరవేర్చుకునే దిశగా ప్రభుత్వాన్ని కోరాలన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో బలిజలను ఈ.డబ్ల్యూ.ఎస్ కుల ప్రాతిపదికన గుర్తిస్తామని మాట

ఇచ్చి మాట తప్పారని గుర్తుచేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో బలిసిలను ఈ డబ్ల్యూ ఎస్ కుల ప్రాతిపదికన గుర్తించనున్నట్లు నారా లోకేష్ కుల పెద్దలకు సంఘీయులకు హామీ ఇచ్చారని అన్నారు. 22వ తేదీ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగానే కాకుండా విషయం తెలుసుకున్న ప్రతి బలిజ సంఘీయుడు సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడప ఎక్స్ కార్పొరేటర్ బండి బాబు, ప్రొద్దుటూరు బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు ఎక్స్ కౌన్సిలర్ సింగంశెట్టి గుమ్మటమయ్య, బలిజ సంఘ సెక్రెటరీ ఎక్స్ కౌన్సిలర్ జయశంకర్, ఉపాధ్యక్షులు మాజీ టిడిపి పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, రిటైర్డ్ ఎస్ఐ శంకర్, అల్లం చంద్రశేఖర్, బలిజ సంఘీయులు పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్.. హెచ్ఎండీఏ స్థలంలో మడిగెలు నిర్మించి అద్దెల దందా

ఖాళీ స్థలాన్ని మార్బుల్ షాపుకిచ్చి వసూళ్ల పర్వం

ఉప్పల్ సర్కిల్ డీసీకి ఫిర్యాదు చేసిన కార్పొరేటర్

ఉప్పల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో భూ బకాసూరిడి దందాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మొన్న కమ్యూనిటీహాల్ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మాణం చేసి నెలకు రూ.లక్షల కిరాయి వసూళు చేస్తుండటంతో ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చిన మాట తెలిసిందే. వెంటనే ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు స్పంధించి ఆ షెడ్డుకు తాళం వేసి సీజ్ చేశారు. మిగిలిన ప్లాట్లను మింగేస్తూ భగాయత్ అసోసియేషన్ ముసుగులో భూ బకాసూరుడు హెచ్ఎండీఏ లే అవుట్‌లోని మిగిలిన ప్లాట్లకు ఎసరు పెట్టాడు. లే అవుట్‌లో ఒక చోటా 2218 గజాల స్థలంలో 1000 గజాలను అధికారులు ఒకరికి రిజిస్ట్రేషన్ చేశారు. దీనిలో నుంచి మరో వ్యక్తికి మరో 300 గజాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగా మరో 918 గజాల స్థలం అలాగే మిగిలి ఉంది. దీనిని భూబకాసూరుడు దర్జాగా మింగేశాడు. రోడ్డువైపుకు మడిగెలను నిర్మించి అద్దెలకు ఇచ్చుకున్నాడు. లోపల ఉన్న ఖాళీ స్థలాన్ని మార్బుల్ షాపుకు అద్దెకు ఇచ్చాడు. ఈ దందా ఆరు సంవత్సరాలుగా సాగుతుంది. డీసీకి ఫిర్యాదు చేసిన రజితా రెడ్డి భగాయత్ లే అవుట్‌లో ఖాళీ స్థలాల ఆక్రమణ, మడిగెల నిర్మాణం, అద్దెల దందాపై గురువారం ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. హెచ్ఎండీఏ లే అవుట్‌లో ఖాళీ స్థలాలను కాపాడాలని కోరారు. భూ ఆక్రమార్కుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. క్రిమినల్ కేసులను బుక్ చేయాలన్నారు. వెంటనే ఆక్రమణలను తొలగించి ఖాళీ స్థలాలను కాపాడాలని సూచించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు బిజెపి సంఘీభావం

వరంగల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): హనుమకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఏకశిలా పార్కు వద్ద ధర్నా చేస్తున్న శిబిరానికి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విధ్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత తో కూడిన పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి.ప్రభుత్వ విధ్యాశాఖ నియమకాలలోవెయిటేజ్ కల్పించాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి రీ-ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత కాలంలో వరంగల్లో సమ్మె చేసిన క్రమంలో పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి సమ్మెకు మద్దతు పలికి, మీ సమస్య నెరవేర్చడంలో నేను చాయ్ తాగేంత సమయము పట్టదని అన్నారని గుర్తుకు చేశారు. గత సంవత్సరం నుండి విద్యాశాఖ మంత్రిని నియమించకుండా వారి వద్దనే ఆ శాఖను పెట్టుకొని ప్రభుత్వవిద్య వ్యవస్థను చిన్నభిన్నం చేస్తున్నారు. విద్యాశాఖ పై ఎలాంటి చిత్తశుద్ధి లేదు. స్వయంగా వారే వచ్చి వాగ్దానం చేసి మర్చిపోతే ఈ సీఎం వుండి ఎందుకు లేక ఎందుకని ప్రశ్నించారు. వెంటనే వీరి డిమాండ్లను నెరవేర్చాలని, లేనియెడల బిజెపి పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రోకో చేస్తామని బీజేపీ తరుపున సంఘీభావం తెలిపారు.

సాలిపూర్ వాసికి జాతీయ కళా రత్న అవార్డు

వీరాంజనేయ గౌడ్ కు సిఐటియు ఆధ్వర్యంలో ఘన సన్మానం

షాద్ నగర్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): ఇటీవల బహుజ సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ఫంక్షన్లో జాతీయ కళా రత్న అవార్డు పొందిన సోలిపూర్ నివాసి పులిమామిడి వీరాంజనేయులు గౌడ్ ను గురువారం షాద్ నగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్ మాట్లాడుతూ కలల పట్ల ఎంతో మక్కువ కలిగిన వ్యక్తి వీరాంజనేయులు గౌడ్ అని వారిని సత్కరించిన బహుజన సాహిత్య అకాడమీ వారికి ధన్యవాదాలు అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ కళాకారులు ప్రదర్శించే కలలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, కళాకారులకు ఎక్కడికి వెళ్లినా సమచిత గౌరవం దక్కుతుందని, సమాజంలో ఏ మార్పు రావాలన్నా కళాకారుల చేతనే అది సాధ్యపడుతుందని కళాకారులను ఇటు ప్రభుత్వ రంగ సంస్థలు అటు స్వచ్ఛంద సంస్థలు గుర్తించి గౌరవించటం చాలా గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ, కళాకారులు శివప్రసాద్, సిఐటియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సన్మానం చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈనెల 28 నుండి.. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల

ప్రొద్దుటూరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): ఈ నెల 28, 29 తేదీలలో విజయవాడలో జరుగుతున్న ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు కడప జిల్లా రచయితల సంఘంప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యంకు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూర్ణచంద్ర నుంచి ఆహ్వానం అందినట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహా సభలలో 29వ తేదీ ఆదివారం చెరుకూరి రామోజీరావు సభా వేదికపై సాహితీ సంస్థల ప్రతినిధుల సదస్సులో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన జరిగే సభలో వక్తగా పాల్గొనవలసిందిగా వారు కోరినట్లు ఆయన తెలిపారు. దాదాపు 2000మంది ప్రతినిధులు పాల్గొనే ఈ సభలో జిల్లా రచయితల సంఘం పక్షాన ఆయన పాల్గొంటున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన ఐదు మహాసభలలో సైతం జింకా సుబ్రహ్మణ్యం వివిధ సదస్సులో పాల్గొని సన్మానం పొందారు.

ఘనంగా అటల పోటీలు ప్రారంభం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 19,(నిఘా న్యూస్): స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాలలో మూడురోజుల పాటు జరగబోయే ఐ.పి.ఎస్.జి.ఎం 2024 ఆటలపోటీలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలలో జిల్లాలోని 15 పాలిటెక్నీక్ కళాశాలల నుండి దాదాపు 450 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సమావేశానికి ఆర్జేడీ ఆఫీసు అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, ఆర్సీపిఈ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జింకా అశోక్ బాబు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలని తెలిపారు. జయచంద్రారెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ సర్టిఫికెట్ ప్రాముఖ్యత వివరించారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఆటల ప్రాముఖ్యత క్రీడాకారులకు తెలిపారు. సమావేశాన్ని ఈఈఈ శాఖధిపతి మంజునాథ్ నిర్వహించగా వివిధ శాఖధిపతులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

లోకేశ్వరంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

లోకేశ్వరం, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): బహుజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో భాగంగా గురువారం లోకేశ్వరం మండల కేంద్రంలోని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు మాట్లాడుతూ మొన్న పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ భీం రావ్ రంజీ అంబెద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. అంబేద్కర్ తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా రాజ్యాంగ నిర్మాణం లో భాగంగా ఆ ఆరోజు తన కుటుంబాన్ని వదిలి రాత్రి బవళ్ళు కష్టపడి రాజ్యాంగ న్నీ రచిస్తే అదే రాజ్యాంగ సాక్షిగా బాబా సాహెబ్ అంబెద్కర్ ని హేళన చేసి మాట్లాడం శోచనీయమన్నారు.. వెంటనే అమిత్ షా ను మంత్రి మండలి నుండి బర్తరఫ్ చేసి, ఆయన భారత పౌరసత్వం రద్దు చేసి మరిప్పుడు ఎన్నికలలో పోటీచేయకుండా చేయాలని డిమాండ్ చేశారు. విద్య,వైద్యం ఓటు హక్కు కల్పించిన మహనీయుడు పై చేసిన ఈ వాఖ్యలు పార్లమెంట్ రికార్డు నుండి తొలగించాలని కోరారు. అనంతరం లోకేశ్వరం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం నికి వెళ్లి తహసీల్దార్ మోతిరాంకి వినతిపత్రం అందించారు.

ఏడాదైనా అమలుకు నోచుకోని ఆరు గ్యారంటీలు

సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్

అడ్డగూడూరు, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): అడ్డగుడూర్ మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన కూడా ఆర్భాటాలు తప్ప ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయనటువంటి పరిస్థితి ఉంది. ఏదైతే మహిళలకు ఇస్తా అన్న 2,500 ఇప్పటివరకు ఇవ్వని పరిస్థితి పరిస్థితి, అలాగే కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం అన్న మాట ఊసలేకుండా పోయిందన్నటి అంశం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన పరిపాలనను ఒక నియంత లాగా పాలిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పడ్డ ప్రభుత్వం అని ప్రగల్భాలు పలికి ఇప్పుడు జనాలను గాలికి వదిలేస్తున్నటువంటి పరిస్థితి కనపడతా ఉంది తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఖరి మార్చుకోకపోతే మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టే రోజులు ముందు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన పోలీసు కుటుంబాలకు భద్రతా చెక్కులు

అందజేసిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

మల్కాజిగిరి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి ఆర్మ్ పోలీసు హెడ్ క్వార్టర్ లో పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, రోడ్ ప్రమాదములో రామన్నపేట హెడ్ కానిస్టేబుల్ జ్ఞానశ్యాంసుందర్ మరణించారు. వారి కుటుంబ రక్షణకు సంబందించిన డబ్బును రాచకొండ సిపి చేతుల మీదుగా అందజేశారు. నేరేడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో గురువారం భద్రత చెక్కులు అందజేయడం జరిగింది. అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు భార్య సునీతకు 7,94,120 లక్షల చెక్, హెడ్ కానిస్టేబుల్ జ్ఞాన శ్యాంసుందర్ రావు భార్య జ్యోతికి 15,94,960 లక్షల రూపాయల చెక్ లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ వారి యోగక్షేమములు అడిగి తెలుసుకున్నారు. వారికి రావాల్సిన పెన్షన్ తొందరగా వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మినిస్టీరియల్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎన్నో

పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తికి పదేళ్ల జైలు

నారాయణపేట, డిసెంబర్19 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన నిందితునికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 55 వేల జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కేసు వివరాల్లోకి వెళ్తే..: మక్తల్‌కి చెందిన యువతి, ఈడిగ రాజేష్ గౌడ్ (26) ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పి హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ అద్దె భవనంలో ఉంటూ సహజీవనం చేస్తూ ఉండేవారిమని వివరించారు. కొన్ని రోజుల తర్వాత రాజేష్ గౌడ్ వాల ఇంట్లో పెద్దవాళ్ళు ఒప్పుకుంటలేరని నన్ను అవాయిడ్ చేస్తూ ఉండి తరుచుగా నన్ను నానా బూతు మాటలు తిడుతూ వేధించాడు. పెళ్లి చేసుకుంటానని చెప్పి, శారీరకంగా అనుభవించిన రాజేష్ గౌడ్ పై చట్టరీత్య చర్య తీసుకోవాలని 2021సంవత్సరంలో మక్తల్ పోలీస్ స్టేషన్లో ఆ యువతి ఫిర్యాదు మేరకు అప్పటి మక్తల్ ఎస్సై రాములు కేసు నమోదు చేయగా అప్పటి మక్తల్ సీఐ శంకర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి చార్జిషీట్ కోర్టులో నమోదు చేశారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డిల ఆదేశాల మేరకు కోర్టు డ్యూటీ ఆఫీసర్లు కబీర్, బీమ్ రాజ్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నిందితునిపై నేరం నిరూపన అయినందున జిల్లా జడ్జి తీర్పును వెలువరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

వనపర్తి సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రసంగం

పెబ్బేరు, డిసెంబర్19 (నిఘా న్యూస్): వనపర్తి నియోజకవర్గంలో అటవీ శాఖ పరిధిలో ఉన్న సమస్యల గురించి గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే మేఘారెడ్డి వివరించారు. ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ఖాన్ చెరువు కెనాల్లో 600మీటర్ల ఫారెస్ట్ ల్యాండ్ ఉందని,దాన్ని ఫారెస్ట్ అధికారులు లాక్కున్నారని, దాంతో ఆయకట్టు నిర్మాణం ఆగిపోయిందని తెలిపారు. కాబట్టి ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత మంత్రిని ఆయన కోరారు.

పాము కాటుకు గురైన విద్యార్థి

పరామర్శించిన జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు

జగిత్యాల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న మెట్ పల్లి పట్టణనికి చెందిన విద్యార్థి అఖిల్ మరియు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ఎనిమిది వ తరగతి చదువుతున్న విద్యార్థి యశ్విథ్, పాము కాటుకు గురై కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలియజేశారు. సంవత్సర ప్రజా పాలన అని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు. సంవత్సరం పూర్తవుతున్న విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని. ఇప్పటికైన విద్యాశాఖకు మంత్రిని కేటాయించి గురుకుల పాఠశాలలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

పోచారం మున్సిపాలిటీలో...

పేదలకు ఒక న్యాయం పెద్దలకు మరో న్యాయం

- శ్రీనిధి, రాక్ వుడ్ విద్యాసంస్థల పన్ను చెల్లింపుపై ధ్వజమెత్తిన కౌన్సిలర్
- నయా పైసా వదలకూడదని ఏకగ్రీవ తీర్మానం
- పెద్దల ఒత్తిడితోనే వసూలు చేయలేక పోతున్నామన్న అధికారులు

ఘట్‌కేసర్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): ధని కులకు ఒక న్యాయం, పేదవారికి ఒక న్యాయమా. పన్ను చెల్లించడంలో అందరూ సమానులేనని, సర్వసభ్య సమావేశంలో ధ్వజమెత్తిన కౌన్సిలర్లు. గురువారం నాడు ఉదయం 10 గంటలకు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ముందుగా ఇటీవల 8వ వార్డు కౌన్సిలర్ బైరా హిమ స్వర్గస్తురాలైనందున, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని, రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది, అనంతరం పలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా ఇంటి పెన్నులు, వసూళ్ల విషయం కౌన్సిల్ సభ్యుల ముందు చర్చకు వచ్చింది. ఈ చర్చలో మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట గ్రామంలో ఉన్న శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల, అదే విధంగా రాక్ వుడ్ స్కూల్ వంటి విద్యాసంస్థల పన్ను విషయమై చర్చకు వచ్చింది. దీంతో పదో వార్డు కౌన్సిలర్ సభ్యుడు బాలగోని వెంకటేష్ గౌడ్, శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల, రాక్ వుడ్ స్కూల్ భవనాల పరిధి ఎంత. వారు కడుతున్న పన్ను ఎంత అని ప్రశ్నించాడు. దీనికి కమిషనర్ వీరారెడ్డి సమాధానం ఇస్తూ వారు పూర్తిస్థాయిలో పన్ను చెల్లించడం లేదని, వారిని అడిగితే, పై అధికారుల నుంచి మాకు ఒత్తిడి రావడంతో, వారు చెల్లించే పన్నును మేము గట్టిగా అడగలేకపోతున్నామన్నారు.

దీంతో కౌన్సిలర్ సభ్యులందరూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను పూర్తిగా కట్టాల్సిందేననీ, ఏమాత్రం కుదించి కట్టిన, సహించేది లేదని సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. పేదవారికి ఒక న్యాయం ఉన్నవారికి ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. పేదవాడు ఒక సంవత్సరం ఇంటి పన్ను కట్టకపోతే, వారిని ముక్కు పిండి వసూలు చేస్తున్న అధికారులు, ఆ విద్యాసంస్థల వారిని ఎందుకు అడుగలేక పోతున్నారు, వారికి మద్దతుగా ఎందుకు అడుగులకు మడుగులోతున్నారని ప్రశ్నించారు. వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ ఇంటి పన్ను విషయమై సీఎం అయిన, పిఎం అయినా ఒకటే అన్నారు. ఈ విద్యాసంస్థలు పూర్తిగా పన్ను కట్టకుండా, సగం సగం కడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మండి పడ్డారు. ఈ విషయమై కౌన్సిల్ సభ్యులందరూ మాట్లాడుతూ వారితో పూర్తి పన్ను కట్టించాల్సిందేనని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఆ విద్యా సంస్థలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు అండదండలు ఉండడం సిగ్గుచేటు అన్నారు. వారి నుంచి వీలైనంత త్వరలో పన్నులు వసూలు చేయకపోతే, ఆ విద్యా సంస్థల ముందు, ధర్నాకు దిగుతామని కౌన్సిల్ సభ్యులందరూ హెచ్చరించారు. అనంతరం మున్సిపాలిటీలో కొత్తగా విలీనమైన గ్రామాలకు అభివృద్ధికై, ఆయా గ్రామాలలో ఉన్న సిబ్బంది జీతభత్యాల విషయమై, వారికి కావాల్సిన సామాగ్రి విషయమై,వారికి నూతన దుస్తుల కోసం కౌన్సిల్ సభ్యులందరూ సహకరిస్తూ తీర్మానం చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో ఉన్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ చుట్టూ ఫేన్ షింగ్ ఏర్పాటు చేసి, భద్రత కల్పించాలని కౌన్సిలర్ చింతల రాజశేఖర్ కౌన్సిల్ ముందు కోరడం జరిగింది. దీనికి అందరూ సానుకూలంగా స్పందించి తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా కాలనీలో నీటి ఎద్దడి చాలా ఉన్నందున కొత్త బోరు వేసి అక్కడక్కడ సెంటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ రాజశేఖర్ కోవడం జరిగింది. దీనికి మద్దతుగా వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ మద్దతు పలకడంతో అట్టి పనిని తీర్మానం చేసుకోవడం జరిగింది. అనంతరం సింగిరెడ్డి సాయి రెడ్డి మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మి కాశయ్య లు మా గ్రామాలకు కృష్ణా జలాలను త్వరగా సరఫరా అయ్యేట్లు చూడాలని కోరారు. అనంతరం నల్లవెల్లి లక్ష్మీ శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ పాత గ్రామమైన అన్నోజిగూడ లో మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని తెలిపారు. సుర్వి రవీందర్ గౌడ్, సుర్వి సుధారాణి, మోటుపల్లి పోచమ్మ, కో ఆప్షన్ సభ్యుడు అక్రమ్‌అలీ మాట్లాడుతూ నారపల్లిలోని స్మశాన వాటికకు వెళ్లే రోడ్డును అభివృద్ధి చేయాలని కోరారు. ఆకిటి శైలజ రెడ్డి , బాలగోని వెంకటేష్ గౌడ్, మెట్టు బాల్ రెడ్డిలు మాట్లాడుతూ ఆర్ జి కే కాలనీలో మిగిలి పోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని అడిగారు. సామల శ్రీలత రెడ్డి, బద్దం మమత రెడ్డి మాట్లాడుతూ మిగిలిపోయిన సిసి రోడ్డు పనులను ప్రారంభించాలని కోరారు. అనంతరం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ పోచారం మున్సిపల్ అభివృద్ధికై ప్రతి కౌన్సిలర్ స్పందిస్తూ ఈ సమావేశంలో ప్రతి అంశంపై కులంకుశంగా చర్చించుకొని అభివృద్ధికి పాటు పడినందుకు అందరికీ ధన్యవాదాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బెజ్జంకి హరి ప్రసాద్ రావు, కో ఆప్షన్స్ సభ్యులు దాసరి శంకర్, మేనేజర్ అంజన్ రెడ్డి,ఏ ఈ మైపాల్, ఎలక్ట్రికల్ ఏఈ, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులో వృద్ధుడిని నమ్మించి డబ్బులు కాజేసిన దొంగ

సిసి ఫుటేజీ ఆధారంగా పట్టుకున్న బ్యాంకు సిబ్బంది

వేములవాడ, డిసెంబరు19 (నిఘా న్యూస్): వేములవాడలోని యూనియన్ బ్యాంక్ లో ఖాతా నుండి అప్పుడే డ్రా చేసిన డబ్బులను మళ్ళీ లెక్కపెట్టి ఇస్తానని వృద్ధుడికి మాయమాటలు చెప్పి డబ్బులతో ఓ వ్యక్తి ఊడాయించిన సంఘటన గురువారం వేములవాడ పట్టణంలోని యూనియన్ బ్యాంక్‌లో చోటు చేసుకుంది. బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మున్సిపాలిటి పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన గుడిసె మాణిక్యం యూనియన్ బ్యాంక్ కు వచ్చి తన ఖాతాలో నుండి రూ. 20వేలు డ్రా చేశాడు. వాటిని బ్యాంక్ వారు లెక్కించి ఇచ్చినప్పటికీ వాటిని మళ్ళీ లెక్కించాలని ఓ దొంగ వృద్ధుడికి మాయమాటలు చెప్పి మళ్ళీ లెక్కించి అందులోని రూ. 7వేలు తీసుకొని పరారయ్యాడు. అనుమానం వచ్చిన వృద్ధుడు మళ్ళీ డబ్బులు లెక్కించగా రూ. 13వేలు మాత్రమే ఉన్నాయి. దీంతో మోసపోయానని

గ్రహించిన సదరు వృద్ధుడు విషయాన్ని బ్యాంక్ మేనేజర్ కు తెలిపాడు. ఈ క్రమంలో బ్యాంక్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి, సిబ్బంది దొంగను పట్టుకునే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలో డబ్బులు ఎత్తుకుని వెళ్లిన దొంగ సమీపంలోని వైన్స్ షాప్ దగ్గర ఉండడం గమనించిన బ్యాంక్ ఉద్యోగి రాజేశం అతన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. చాకచక్యంగా దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన రాజేష్ ను బ్యాంక్ మేనేజర్ అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు... తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం

డిసెంబర్ 28 నుండి 31 వరకు బ్యాంకు సేవలు నిలుపుదల

మేడ్చల్, డిసెంబర్ 19(నిఘా న్యూస్): భారత ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఎపిజివిబి) శాఖలు వచ్చే సంవత్సరం జనవరి ఒకటి నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టిజిబి)లో విలీనం కానున్నాయని తెలంగాణ మేడ్చల్ మండలం ఎల్లంపేట గ్రామంలోని గ్రామీణ బ్యాంకు మేనేజర్ అయిండ్ల సాయికుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్, ఎటిఎం, యుపిఐ, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఎఈపిఎస్, సి ఎస్ పి తదితర బ్యాంకింగ్ సేవలు

ఈ నెల డిసెంబర్ 28 నుండి 31వరకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టిజిబి)లో అందుబాటులో ఉండవని అన్నారు. తిరిగి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు వచ్చే సంవత్సరం జనవరి 1 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఖాతాదారులు తమకు సహకరించి తమ లావాదేవీలను తదనుగుణంగా ముందుగా పూర్తి చేసుకోగలరని సూచించారు. ఖతాదారులు తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు సహకరించాలని బ్రాంచ్ మేనేజర్ అయిండ్ల సాయికుమార్ రెడ్డి కోరారు.

20నెలల్లో ఫ్లైఓవర్ పనులు పూర్తి

శాసన మండలిలో మంత్రి కోమటిరెడ్డి

ఉప్పల్, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): 20నెలల్లో ఉప్పల్-ఘట్కేసర్ ఫ్లైఓవర్ పనులను 20 నెలల్లోపు పూర్తి చేయిస్తానని రోడ్లు భవనాల శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ జనవరి మొదటి వారంలో మొదటి స్లాబ్ వేస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఫ్లైఓవర్ పనులపై గంటసేపు అధికారులతో చర్చిస్తానని తెలిపారు. శాసనమండలిలో చెప్పిన విధంగానే పూర్తి చేసి చూపిస్తామని పేర్కొన్నారు.

పాకాల పెద్ద చెరువుకు కల్వర్టు మంజూరు

చెరువు నుంచి నీరు వృధాగా పోకుండా ఇసుకు బస్తాలతో నిలుపుదల

చంద్రగిరి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో వర్షాలు ఎక్కువగా కురవడంతో వంకలు,వాగులు పొంగిపొర్లి పారుతున్నాయి. సామిరెడ్డిపల్లి దగ్గర పాకాల పెద్ద చెరువు నుంచి నీరు వృధాగా పోవడంతో స్థానిక సామిరెడ్డిపల్లి టీడీపి గ్రామ కమిటీ అధ్యక్షుడు భువనేశ్వర్ రెడ్డి పరిశీలించి,టిడిపి సభ్యులు కుమారస్వామి రెడ్డి,మురళి రెడ్డి కొంతమందితో కలిసి చెరువు నుంచి నీరు వృధాగా పోకుండా ఇసుక బస్తాలు వేసి తాత్కాలికంగా నిలుపుదల చేసారు.పాకాల పెద్ద చెరువుకు కల్వర్టు మంజూరు అయిందని,వర్షాలు తగ్గిన తర్వాత కల్వర్టు పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

జైలు నుంచి విడుదలైన మాజీ ఎమ్మెల్యే పట్నం

స్వాగతం పలికిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, డిసెంబర్ 19 (నిఘా న్యూస్): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి చర్లపల్లి జైల్ నుండి గురువారం సాయంత్రం విడుదలైన సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత నియోజకవర్గం కొడంగల్ గిరిజన రైతులపై, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి, వారికి సంకెళ్లు వేసి నెల రోజులుగా జైలులో నిర్బంధించిన నియంత రేవంత్ రెడ్డి అని ఆరోపించారు.న్యాయం గెలిచిందని బీఆర్ఎస్ పోరాటానికి దక్కిన మరో విజయమని పేర్కొన్నారు.

గోల్నాకలో డీ-మార్ట్ పై కేసు నమోదు

- తూనికలు కొలతల్లో మోసాలు : అధికారుల తనిఖీలు
- డీమార్ట్‌ను సీజ్ చేయాలని విపక్షాల డిమాండ్

అంబర్‌పేట, డిసెంబర్ 19(నిఘా న్యూస్): తూనికల్లో మోసాలకు పాల్పడుతూ వినియోగదారులను మోసగిస్తున్న గోల్నాక గంగానగర్‌లోని డీ-మార్ట్‌పై అధికారులు కేసు నమోదు చేశారు. వినియోగదారుడికి కొనుగోలు చేసిన వస్తువు తూకంలో మోసం జరిగిందని హైదరాబాద్ జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారులు డీ మార్ట్ పై కేసు నమోదు చేశారు. తాను కొన్న ఎండుమిర్చి ప్యాకెట్‌పై ఒక తూకం ఉండగా, అందులో ఎండుమిర్చిలు తక్కువ ఉన్నాయని ఓ వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు చర్యలు తీసుకున్నారు. గంగానగర్ డీ-మార్ట్‌లో ఇలాంటి మోసాలు తరచూ జరుగుతున్నాయని స్థానిక ప్రజలు వివిధ పార్టీల నాయకులు తూనికల కొలతల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గోల్నాక అన్నపూర్ణ నగర్‌కు చెందిన సాయి అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం గంగానగర్‌లోని డీ-మార్ట్‌లో దాదాపు రూ.8,500 విలువ చేసే వివిధ రకాల నిత్యావసర వస్తువులు కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లిన తర్వాత ఒక్కో వస్తువును తీసి చూడగా, అందులో ఎండిమిర్చి (చిల్లి తేజ) ప్యాకెట్ కు సంబంధించి తూకంలో మోసం జరిగినట్లు గుర్తించాడు. ప్యాకెట్‌ను ఆయన పరిశీలించగా ప్యాకెట్‌పై 500గ్రాములు ఎంఆర్పి ధర రూ.299 అని ఉంది. కానీ ప్యాకెట్ లో మాత్రం కేవలం 100గ్రాముల ఎండు మిర్చి మాత్రమే ఉంది. వెంటనే డీ-మార్టు వచ్చిన సాయి విషయాన్ని అక్కడి ఇన్ చార్జి దృష్టికి తీసుకువచ్చాడు. అయితే ఇంచార్జి సరైన సమాధానం చెప్పక పోవడంతో పాటు ఎవరికి

చెప్పుకుంటావో చెప్పుకో పో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. దీంతో వినియోగదారుడు సాయి ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నాయకుల చెప్పి వారిని డి మార్ట్ వద్దకు పిలిపించాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్ వెంటనే జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారులకు ఫోన్ చేసి వారిని పిలిపించాడు. జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్సై శ్రీరామ్ సంజీవరావు, శివ సిబ్బందితో పాటు డిమార్ట్‌కు చేరుకొని మార్ట్ ను మూసివేసి తక్కువ తూకం గల ఎండు మిర్చి ప్యాకెట్ ను స్వాధీనం చేసుకున్నారు. జరిగిన విషయాన్ని శ్రీనివాస్ యాదవ్ అధికారులకు వివరించారు. అధికారులు కూడా అనుమానంతో డి మార్ట్‌లోని మిగతా వస్తువుల బరువులను తనిఖీ చేశారు. కొన్ని బాదం ప్యాకెట్లలో ఉన్న బాదం పుచ్చుపట్టినట్లు కూడా అధికారులు గుర్తించారు. వినియోగదారులను మోసం చేయడంతో పాటు ప్యాకెట్ పై అధిక బరువు ముద్రించి లోపల తక్కువ బరువు వస్తువులు పెట్టడమే కాకుండా ఎక్కువ ధరను తీసుకున్నందుకు డి మార్ట్ యాజమాన్యంపై అధికారులు 36(2) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అలాగే పంచనామా చేసి తక్కువ బరువు గల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

డీ-మార్ట్‌ను సీజ్ చేయాలి: అఖిలపక్ష నాయకులు

వినియోగదారులను మోసం చేస్తూ వస్తువులను విక్రయిస్తున్న గోల్నాక గంగానగర్‌లోని డీ-మార్ట్‌ను వెంటనే సీజ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కె.రాంచందర్, కె.శ్రీనివాస్, సాయి, సాయికృష్ణ, రఘుప్రసాద్, సురేష్, విజయ్ తదితరులు డిమాండ్ చేశారు. వస్తువుల ప్యాకెట్ల పై డీ-మార్ట్ ఒరిజినల్ తూకం, ధరలకు బదులు లోకల్ గా ప్రింట్ చేసి అమ్ముతున్నారని, వినియోగదారులను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. జీఎస్టీ ఎగ్గొట్టడానికి ఇలా చేస్తున్నారని, అధికారులు డి మార్ట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com